www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -217 ఆదివారం9 నవంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## క్లైమాక్స్‌లో ప్రచారం

- జోరులో కాంగ్రెస్- కానరాని కేసీఆర్
- అభ్యర్థిని పట్టించుకోని బీజేపీ
- జూబ్లీహిల్స్‌లో రసవత్తరంగా ముక్కోణం




## ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

- బీజేపీ కుట్రలు మేం బయటపెట్టాం
- అయితే చర్యలు ఈసీ తీసుకోవట్లేదు
- బీజేపీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది
- ఓట్ చోరీపై రాహుల్ ఎనలేని పోరాటం
- 5 కోట్ల మందికిపైగా మద్దతు ఇచ్చారు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,నవంబర్8 ప్రజావినికిడి** దేశం లోని ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధం గా భారతీయ జనతా పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని టీపీసీసీ మిగతా2లో...

## నాలుగు వందే భారత్ రైళ్లను జాతికి అంకితం చేసిన ప్రధాని..



**వారణాసి, నవంబర్8 ప్రజావినికిడి** ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాలుగు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. వారణాసి రైల్వేస్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని.. సెమీ హైస్పీడ్ రైళ్లను జాతికి అంకితం చేశారు. మూడు రైళ్లను మిగతా2లో...

## ఆట మొదలు పెడతా.. తడాఖా చూపిస్తా...

- కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఆగం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నవంబర్8:** కాంగ్రెస్ పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రానున్న రోజుల్లో ఆట మొదలు పెట్టినప్పుడు తానేంటో మిగతా2లో...



## ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం

ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు

అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక

అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష



**అమరావతి, నవంబర్8 ప్రజావినికిడి** ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" మిగతా2లో...

## బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ అండగా నిలవాలి

కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్



**హైదరాబాద్,నవంబర్8 ప్రజావినికిడి** ఇద్దరు సభ్యుల బీజేపీ.. ఇప్పుడు దేశంలోనే ఎక్కువ రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీగా నిలవడంలో ప్రవాసీల పాత్ర మరువరానిదని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్థిరపడిన ఇతర మిగతా2లో...



## రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

- రూ.60,799 కోట్లతో రోడ్ల నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,నవంబర్8 ప్రజావినికిడి** రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మహర్దశ ప ట్టనుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. వీటి నిర్మాణానికి సర్కార్ శ్రీకారం చుట్టింది. దాదాపు రూ. 60,799 కోట్లతో రోడ్లను నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నిధుల మంజూరు మిగతా2లో...



## రేవంత్ సభలకు జనం కరువు

కొడంగల్ నుంచి జనాలను రప్పిస్తున్నారు

జూబ్లీహిల్స్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,నవంబర్8 ప్రజావినికిడి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కల్చి వాత పెట్టబోతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీహిల్స్ ప్రజలు రావడం లేదని తన సొంత నియోజక వర్గం కొడంగల్ నుంచి జనాలను ఇక్కడికి రేవంత్ రెడ్డి తరలిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ. 2, 500 ఇస్తామన్నారని.. అవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు రూ. 2,500 రావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడని వివరించారు.శనివారం సాయంత్రం షేక్ పేట అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

ప్రకటన జారీచేసిన కమిషనర్ సజ్జనార్



**హైదరాబాద్, నవంబర్8 ప్రజావినికిడి** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ దృష్ట్యా ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. ఆదివారం సాయంత్రం నుంచి పోలింగ్ జరుగనున్న మంగళవారం సాయంత్రం వరకు అమల్లో ఉంటాయి.ఈ మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. నియోజకవర్గం పరిధిలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ మంగళవాం సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లోకి వస్తాయి. అలాగే తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6 గంటల నుంచి 15 సాయంత్రం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలన్నీ మూసి వేయాలని, హోటళ్లు, రెస్టారంట్‌లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. శాంతిభద్రతల నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

## ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

- బీహార్ ప్రచారంలో ప్రియాంక

**పాట్నానవంబర్8 ప్రజావినికిడి**

రూ. 10వేలు ఇచ్చి, ఓట్లు కొల్లగొట్టొచ్చని భాజపా భావిస్తోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ విమర్శించారు. కతిహార్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మాట్లాడారు. ఒకప్పుడు మహాత్మాగాంధీ చేసిన పోరాటమే కాంగ్రెస్ చేస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వ రంగ సంస్థలు అన్నింటిని తన ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకే అప్పగిస్తున్నారు. ఆయన కట్టా వంటి పదాలను ఉపయోగించి, ప్రజలను రెచ్చగొట్టేం దుకు ప్రయత్నిస్తున్నారని అంటూ దుయ్యబట్టారు.



# ఈసీ ఏకపక్షంగా వ్యవహరిస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. గాంధీ భవన్‌లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓటు చోరీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ఇప్పటివరకు 5 కోట్ల మందికిపైగా ప్రజలు మద్దతు తెలిపారని వెల్లడించారు. లోక్‌సభతో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేసిన అవకతవకలను కాంగ్రెస్ పార్టీ ఆధారాలతో సహా నిరూపిస్తోందని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. కర్ణాటకలోని మహదేవ్‌పుర నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో జరిగిన భారీ తప్పిదాలు, బీజేపీ చేసిన మోసాలను రాహుల్ గాంధీ ఆధారాలతో సహా బయటపెట్టినా ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీజేపీ చేసిన కుట్రలను రాహుల్ గాంధీ స్పష్టమైన రుజువులతో నిరూపించారని ప్రస్తావించారు. హర్యానాలో 25 లక్షలకుపైగా నకిలీ ఓటర్లు, 5 లక్షల డూప్లికేట్ ఓటర్లు, వందలాది తప్పుడు చిరునామాలు, వేలాది తప్పు ఫోటో వివరాలు ఉన్నాయని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఒకే మహిళ ఫోటోతో 22 ఎంట్రీలు, 100 ఓటరు కార్డులు ఉన్నట్టుగా రాహుల్ గాంధీ నిర్ధారించారని ఆయన వివరించారు. ఇదే తరహాలో బీహార్‌లో కూడా బీజేపీ సహకారంతో "సర్" పేరుతో సంబంధం లేని ఓట్లను తొలగించిందని ఆయన విమర్శించారు. ఓటు చోరీ ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత ఎన్నికల సంఘం బీజేపీ చెప్పుచేతుల్లో ఉందని, ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆయన తీవ్రంగా ఆరోపించారు.ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాహుల్ గాంధీ బిహార్‌లో ప్రారంభించిన 'ఓటు అధికార్ ర్యాలీ' బీజేపీలో వణుకు పుట్టించిందని మహేష్ గౌడ్ అన్నారు. హర్యానాలో అనుసరించిన ఫార్ములాను ఉపయోగించి బీజేపీ ఇప్పుడు బీహార్‌లో గెలవాలని ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు. గతంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో పక్క జిల్లాల ఓటర్లను నమోదు చేసి, బీజేపీ సహకారంతో బీఆర్ఎస్ గెలిచిన ఉదాహరణను ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. హర్యానా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో జరిగిన ఓటు చోరీలను ప్రజలు అర్థం చేసుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. "ఇందిరా గాంధీ ఏనాడు అవకతవకలకు పాల్పడలేదు. ఓటు హక్కును కాలరాసే హక్కు ఎవరికీ లేదు" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, అల్లం భాస్కర్, హనుమంతు రావు, లింగం యాదవ్, గజ్జి భాస్కర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను పెద్ద మెజారిటీతో గెలిపించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం మీ ప్రార్థనా మందిరాలలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఈ క్యాబినెట్ మొత్తం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ సమాజ హితం కోసం ప్రజా ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని, ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మొత్తం సమాజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత, అరచేతుల్లో పెట్టి రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రజలపై ఉందన్నారు. నవీన్ యాదవును గెలిపించి ఈ ప్రభుత్వాన్ని దీవించి ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఓటర్లపైనే ఉందన్నారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

స్వామివారి సేవలో పాల్గొంటారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఆమె తిరుపతికి రానున్నారు.పర్యటనలో భాగంగా ఈ నెల 20న రాష్ట్రపతి ముందుగా తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. అనంతరం అక్కడి నుంచి తిరుమలకు చేరుకుంటారు. మరుసటి రోజు ఆలయ సంప్రదాయాన్ని అనుసరించి మొదట శ్రీ వరాహస్వామి వారిని, ఆ తర్వాత శ్రీవారిని దర్శించుకుంటారు.రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనంలోని సమావేశ మందిరంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీవీఎస్వో మురళీకృష్ణతో పాటు ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రత, వసతి, దర్శన ఏర్పాట్లపై వారు చర్చించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు అదనపు ఈవో సూచించారు.

# నాలుగు వందే భారత్ రైళ్లను జాతికి అంకితం చేసిన ప్రధాని..

(మొదటి పేజీ తరువాయి)

వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. కొత్త రైళ్లు లక్నో-సహరన్‌పూర్, ఫిరోజ్‌పూర్-ఢిల్లీ, వారణాసి-ఖజురహో, బెంగళూరు-ఎర్నాకుళం మధ్య రాకపోకలు సాగించనున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మాట్లాడుతూ.. అందరికీ ప్రత్యేక అనుభవాన్ని అందించడమే తమ ప్రభుత్వ ప్రయత్నంగా పేరొన్నారు. కాశీలో ఆరోగ్య సేవలు నిరంతరం పెరుగుతున్నాయన్నారు. పది పదకొండేళ్ల కిందట ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే చికిత్స పొందడం కష్టంగా ఉండేదని.. ప్రజలకు ఒకే ఒక ఆప్షన్ ఉండేది అదే బీహెచ్‌యూ మాత్రమేనన్నారు.రాత్రంతా నిలబడినా బెడ్ పొందలేకపోయారని.. క్యాన్సర్ వంటి తీవ్రమైన సమస్య వచ్చినా చికిత్స పొందేందుకు ఇబ్బందులుపడేవారన్నారు. కాశీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం మహామన క్యాన్సర్ ఆసుపత్రితో సహా అనేక ఆసుపత్రులు నిర్మించిందన్నారు. భారత్‌ల శతాబ్దాలుగా తీర్థయాత్రను దేశ చైతన్యానికి మాధ్యమంగా పిలుస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. ఈ తీర్థయాత్రలు కేవలం దేవుని దర్శనానికి మార్గం మాత్రమే కాదని.. భారతదేశ ఆత్మను కలిపే పవిత్ర సంప్రదాయమన్నారు.ప్రయాగ్‌రాజ్, అయోధ్య, హరిద్వార్, చిత్రకూట్, కురుక్షేత్ర వంటి లెక్కలేనన్ని తీర్థయాత్రలు మన ఆధ్యాత్మిక కేంద్రాలున్నాయని.. నేడు ఈ పవిత్ర స్థలాలను వందే భారత్ నెట్‌వర్క్‌తో అనుసంధానిస్తున్నప్పుడు, ఓ విధంగా భారతదేశ సంస్కృతి, విశ్వాసం, అభివృద్ధిని అనుసంధానించే పని కూడా జరిగిందన్నారు. భారతదేశ వారసత్వ నగరాలను దేశ అభివృద్ధికి చిహ్నంగా మార్చే దిశగా ఇది ఒక కీలకమైన అడుగని.. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం వనరులను మెరుగుపరిచేందుకు.. ఈ రైళ్లు దానిలో ఒక మైలురాయిగా మారబోతున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు నేడు తర్వాతి తరం భారతీయ రైల్వేలకు పునాది వేస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. వందే భారత్ అనేది భారతీయుల కోసం, భారతీయులచే.. భారతీయుల కోసం తయారు చేయబడిన రైలని.. ప్రతి భారతీయుడు గర్వపడుతున్నారని ప్రధాని చెప్పుకొచ్చారు.

# బిజెపికి ఎల్లవేళలా ప్రవాసుల ఆదరణ

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాలకు చెందిన వ్యాపారులతో కలిసి భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా ఆత్మీయ సమ్మేళనాన్ని సోమాజిగూడలోని ఓ హోటల్‌లో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ భారతీయ జనతా పార్టీ జెండా రెపరెపలాడించడంలో ప్రవాసీలు అత్యంత కీలక పాత్ర పోషించారన్నారు.ఎన్నో ఉద్యమాల తరువాత తెలంగాణ పుట్టిందన్న ఆయన పదేళ్ల పాటు కుటుంబ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయిందన్నారు. అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ఎంఐఎంతో ఒప్పందాలు చేసుకుని తమ ప్రభుత్వాలను నడిపాయని ఆరోపించారు. నవీన్ యాదవ్ అప్పుడు ఎంఐఎం.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున పోటీపడుతున్నాడని, ఈ పార్టీల ఒప్పందం ఎలా ఉందో తేటతెల్లం అవుతుందన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికలు జూబ్లీహిల్స్‌కు మాత్రమే పరిమితం కాదన్నారు. ఘనమైన బడ్జెట్‌తో ఏర్పడిన తెలంగాణ గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో దివాలా తీసిందన్నారు. కాంగ్రెస్ వచ్చాక పరిస్థితులు మరింత దిగజారాయన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డబుల్ ఇంజిన్ సర్కార్ రానుందని, అందుకు జూబ్లీహిల్స్ గెలుపు నాంది కావాలని ఆకాంక్షించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు మాట్లాడుతూ దేశం, సమాజం కోసం బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓట్లు లాగేందుకు రూ.10వేల లంచం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పించే దిశగా రూ.7,500 కోట్లతో ఈ పథకాన్ని ప్రారంభించారు.

# ఆట మొదలు పెడతా..తడాఖా చూపిస్తా...

(మొదటి పేజీ తరువాయి)

చూపిస్తానని.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కాళ్ల కింద భూమి కదలాలన్నారు.శనివారం మీడియాతో మాట్లాడుతూ.. .. తెలంగాణ బిడ్డలు బలిదానం చేసింది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కాదా అని ప్రశ్నించారు. బలిదానం చేసుకున్నది కేసీఆర్ కుటుంబానికి బానిసలుగా ఉండడం కోసం కాదని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ అధికారం ఉన్నప్పుడు మజ్లిస్ పెత్తనం చేస్తుందని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. తెలంగాణ ప్రజలు అసలైన మార్పు కోరుకున్నారని కేంద్రమంత్రి తెలిపారు. రెక్కాడితే గానీ డొక్కాడని పేదల ఇళ్ళు కూల్చుతామంటే ప్రాణాలు తెగించి బీజేపీ పోరాడుతోందన్నారు. మూసీ పేరుతో పేదల గూడు కూల్చితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సోషల్ మీడియా చూడాలని.. భాష, పద్ధతి మార్చుకోవాలని ఆ రెండు పార్టీల నేతలకు హితవుపలికారు. అలాగే కేటీఆర్, కిషన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ బ్యాడ్ బ్రదర్స్ అంటూ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కూడా కేంద్రమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.ఎవరు ఎవరికి బ్రదర్స్ అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకే తాము బ్రదర్స్ అని చెప్పుకొచ్చారు. మునుగోడులో భారత సైనికులను చైనా సైనికులు కొట్టారని కేసీఆర్ అంటే.. జూబ్లీహిల్స్‌లో భారత సైనికులను ముడ్డి మీద తన్నారని రేవంత్ రెడ్డి అంటున్నారని... అసలు పాకిస్థాన్ ఉగ్రవాదులను భారతదేశం ఏం చేసిందో ప్రపంచం అంతా లైవ్‌లో చూసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రంలో రహదారులకు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

సర్కార్ ఆమోద ముద్ర వేసింది. రహదారుల నిర్మాణానికి నిధుల మంజూరు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేని రికార్డుగా అభివర్ణించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధితో తెలంగాణ బహుళజాతి సంస్థల కేంద్రంగా మారబోతోందని తెలిపారు. హైదరాబాద్ ? విజయవాడ హైవే విస్తరణకు రూ.10,400 కోట్లు కేటాయించడం జరిగిందని... దీనిని ఎనిమిది లైన్లుగా మార్పు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి రూ.36,000 కోట్లు మంజూరు అయ్యిందని.. ఇది రాష్ట్రానికి గేమ్‌చేంజర్ ప్రాజెక్ట్ అని వెల్లడించారు. రహదారులు లేని గ్రామాల్లో కొత్త రోడ్లు, సింగిల్ రోడ్ల స్థానంలో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. హెచ్ఏఎమ్ ప్రాజెక్ట్ కోసం రూ. 11,399 కోట్లు కేటాయించడం జరిగిందని.. ఇందు కోసం త్వరలోనే టెండర్లను పిలువనున్నట్లు చెప్పారు. మన్ననూరు ? శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ 52 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి రూ. 8,000 కోట్లు కేటాయించడం జరిగిందని... అలాగే ఫ్యూచర్ సిటీ? అమరావతి-బందరు పోర్ట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు రూ.20,000 కోట్లు కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు.ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు

# రాష్ట్రంలో పెరుగుతున్నా చలితీవ్రత

## • ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్,నవంబర్8 ప్రజావినికిడి** రాష్ట్రంలో చలి తీవ్రత మొదలైంది. గత రెండు రోజులుగా అన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నాయి. రాత్రిపూట చలిగాలుల తీవ్రత ఎక్కువైంది. దీంతో చాలాచోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ జిల్లా బేలలో అతితక్కువగా 14.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా, రంగారెడ్డి జిల్లాలోని షాబాద్‌లో 14.7 డిగ్రీలు నమోదయింది. సంగారెడ్డిలోని జహీరాబాద్‌లో 14.8, శంకర్‌పల్లి 14.9, మొయినాబాద్ 15 డిగ్రీలు, ఆదిలాబాద్‌లోని భీమ్‌పూర్ 15, సంగారెడ్డిలోని జిన్నారంలో 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఇక, కొమురంభీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్?, మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్ ?కర్నూల్?, యాదాద్రి భువనగిరి, జనగామ, పెద్దపల్లి జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువైంది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రాజేంద్రనగర్‌లో 15.3, హెచ్‌సీయూలో 15.3, బీహెచ్ఈఎల్ 15.5, మల్కాజిగిరి 15.7, కుత్బుల్లాపూర్ 15.7, గచ్చిబౌలి 15.9, మారేడ్‌పల్లి 16, ఆర్సీపురం 16.1, బేగంపేట 16.4, నేరేడ్‌మెట్ 17.1, అల్వాల్ 17.1, కార్వాన్ 17.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. కాగా, ఈ నెల 9న మరింత తకువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నది.

# రేవంత్ సభలకు జనం కరువు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. దురదృష్టం కొద్ది మీరంతా అమితంగా ఇష్టపడి గెలిపించుకున్న మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారన్నారు. మగదిక్కు లేని ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడిందని స్పష్టం చేశారు. గోపీనాథ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సతీమణి సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. అలాంటి వేళ బాధతో.. దు:ఖంతో ఉన్న ఆడబిడ్డ సునీతను కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతమ్మను అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు ఆయన సూచించారు. గోపీనాథ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు, బస్తీ వాసులకు అండగా నిలిచారని చెప్పారు. నియోజక వర్గం నుంచి ఎదురీతకు లేడీ నిలుచుంటే అటు వైపు రౌడీ నిలబడ్డారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎవరు గెలవాలి? లేడీనా? రౌడీనా? అంటూ నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీ కష్టాలు.. మీ సమస్యల పరిష్కరించేందుకు సునీతమ్మతోపాటు మేమంతా మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా బస్తీ వాసులకు హరీశ్ రావు హామీ ఇచ్చారు.

# జూబ్లీహిల్స్ పరిధిలో పోలీస్ ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధమన్నారు. ఓట్ల లెక్కింపు రోజున రహదారులు, జనావాసాల్లో టపాసులు పేల్చడం నిషేధమని, ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం09 నవంబర్ 2025

# శక్తి,యుక్తి ఉన్న నాయకుడు నవీన్ యాదవ్..

## -కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..




**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**
నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలని నియోజక వర్గం ప్రజలకు విజ్ఞప్తి
ఓటర్లందరికీ ప్రధాన విజ్ఞప్తి ఏమంటే..
రాబోయే మూడు ఏళ్లు అధికారంలో ఉంటాం. నవీన్ యాదవ్ యువకుడు,బస్తీల్లో పెరిగిన యుకుడు, విద్యావంతుడు,యుక్తి వుంది.రెండు సార్లు ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉంది.
శక్తి,యుక్తి ఉన్న నాయకుడు నవీన్ యాదవ్..అందుకే ఓటు వేయండి.నవీన్ యాదవ్ ను గెలిపిస్తే రాబోవు మూడేళ్ళు మీకు సేవ చేస్తాడు.ముఖ్యమంత్రి ద్వారా మీకు కావలసిన అభివృద్ధి చేస్తాడు.మిగతా అభ్యర్థులకంటే నవీన్ యాదవ్ సమర్థుడు
అందుకే కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది.
ప్రజల పక్షాన మీ పనులు చేస్తాడు..అపోజిషన్ పార్టీ గెలిస్తే ముఖ్యమంత్రి వద్దకు వెళ్ళలేడు.
అభివృద్ధి చేయలేడు.ప్రశాంతంగా ఆలోచించి ఓటర్లు ఓటేయండి..మంత్రులని ఇంచార్జి లుగా ఉన్నారు.
అందరి సమస్యలు వింటున్నారు.కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ వద్ద ప్రభుత్వ చౌకదాన్యపు డిపోలను ఏర్పాటు చేశారు.ఇదంతా జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితమే
అంతకుముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే రెండేళ్లు ఉంది ఈ సమస్యను పరిష్కరించలేక పోయారు.ఇదే నిదర్శనం..అధికార పార్టీకి ఓటేస్తే ఎంత లాభం ఉంటుందో అనేదానికి అందుకే నవీన్ యాదవ్ ను రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించండి..మేమంతా జవాబుదారిగా ఉండి మీ సమస్యలు పరిష్కరిస్తాం..బోరబండలో అత్యధిక మెజారిటీతో గెల్పించండి...
నా నంబర్ మీకు ఇస్తా..మీ సమస్యలు నేను పరిష్కరిస్తా 40 వేల ఓట్లు ఉన్నాయి..ఇవన్నీ నవీన్ యాదవ్ కి వేసి గెలిపిస్తే...6301444193..మీకు ఈ నంబర్ అందుబాటులో ఉంటుంది.జూబ్లీహిల్స్ కి ఎన్ని కోట్లు కావాలో నేను ముఖ్యమంత్రి తో మాట్లాడి అభివృద్ధి చేస్తా.నవీన్ యాదవ్ గెలిస్తే అభివృద్ధి చేస్తాడు. అపోజిషన్ గెలిస్తే ధర్నాలు, రాస్తారోకోలకి పరిమితం అవుతారు.దానివల్ల ఉపయోగం లేదు.
అన్ని వర్గాల వాళ్ళు దయచేసి ఆలోచించండి..
నవీన్ యాదవ్ ను గెలిపించండి..
కేసీఆర్ ఫ్యామిలీ సోషల్ మీడియా రూములో పండుతున్నట్టుంది. ఉన్నది లేనట్టు..లేనిది ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. యూత్ ఆలోచించండి..వాటిని చూసి ఎంజాయ్ చేయండి తప్ప..వాటిని ఆచరించకండి. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ గురించి ముఖ్యమంత్రి ఆలో చూస్తున్నాడు.. త్వరలోనే అమలీ చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు..అందుకు తగ్గట్టు బడ్జెట్ సమకూర్చుకోవడంలో నిమగ్నమయ్యారు..
నవీన్ యాదవ్,శ్రీశైలం యాదవ్ లపై కేటీఆర్ దుష్ప్రచారం చేస్తున్నాడు..వాళ్ళని దగ్గరగా పరిశీలిస్తే వాళ్ళు ఎలాంటి వాళ్ళో అర్థం అవుతుంది..
కేటిఆర్ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తున్నాడు.. అందుకు జూబ్లీహిల్స్ ఎన్నికలను ఉపయోగించుకోవాలని చూస్తున్నాడు... హైడ్రాను బూచిగా చూపిట్టే ప్రయత్నం చేస్తున్నాడు. జూబ్లీహిల్స్ లో ఏ ఒక్క ఇల్లు కూల్చలేదు.
బాధ్యత లేని సోషియల్ మీడియాను నమ్మి మోసపోకండి..అని జగ్గారెడ్డి అన్నారు.

# మొదటి టెలీసర్జన్ ఆవిష్కరించిన కన్సోల్ ఎస్ఎస్ఐ మంత్రాసన్..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** ఆధునిక సర్జికల్ రోబోటిక్ టెక్నాలజీ వికాసకుడు ఎస్ఎస్ ఇన్నోవేషన్స్ ఇంటర్నేషనల్, రోబోటిక్ సర్జరీని ప్రపంచం కోసం కిఫాయత్య, సులభతరంగా మార్చేందుకు పని చేస్తున్న సంస్థ, మరోసారి ఇన్నోవేషన్ పరిమితులను అధిగమిస్తూ ప్రపంచంలోనే మొదటి టెలీసర్జన్ కన్సోల్ ఎస్ఎస్ఐ మంత్రాసన్ ను అవిష్కరించింది. "మంత్రాసన్" అనేది ప్రపంచంలోనే మొదటి పూర్తిగా ఇంటిగ్రేటెడ్, ఆర్గోనోమిక్,పోర్టబుల్ టెలీసర్జరీ కన్సోల్, ఇది రిమోట్ ప్రెసిషన్తో రోబోటిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పును సూచిస్తుందనీ పేర్కొంది.ఒక ప్రత్యేక శస్త్రచికిత్స నిపుణుడి ఆఫీస్ నుంచి టెలీసర్జన్ కన్సోల్ జాగురైన కన్ఫిగరేషన్ ద్వారా సరళతగా విస్తరించవచ్చునీ పేర్కొంది. అంతే కాకుండా టెలీసర్జరీ కోసం మొత్తం ఆపరేటింగ్ రూమ్ కన్సోల్తో అనుసంధించాల్సిన అవసరం ఉండకపోవచ్చునీ వెల్లడించింది.రోబోటిక్ టెక్నాలజీ ఈ విజ్ఞానం సర్జికల్ కేర్ లో కీలకమైనదై నిలవబోతుంది, దీనివల్ల నిపుణ శస్త్రచికిత్సకులు చిత్తశుద్ధితో,కాంపాక్ట్, సెల్ఫ్-కంటైన్డ్ రోబోటిక్ సిస్టమ్ ద్వారా దూరస్థంగా ఆపరేషన్ నిర్వహించగలరనీ పేర్కొంది.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్

**ఎన్నికల తర్వాత ఏర్పాటు చేస్తామన్న మంత్రి పొంగులేటి.. -మంత్రి సమక్షంలో బిజేపి,బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో చేరిక..**





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న సమీకృత గురుకుల పాఠశాలల(ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్) పథకంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఒక పాఠశాలను మంజూరు చేస్తామని
రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి,రెహమత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ కార్మికనగర్‌లో శనివారం సాయింత్రం జరిగిన కార్యక్రమంలో రెహమత్ నగర్ డివిజన్ భారతీయ జనతా యువమోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,బిఆర్ఎస్ డివిజన్ సెక్రెటరీ ఇబ్రహీం వందలాది మంది తమ అనుచరులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.కాంగ్రెస్ కండువాలు కప్పి వీరికి స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కులం లేదా వర్గ విభజనలకు అతీతంగా నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొత్త రెసిడెన్షియల్ పాఠశాలను ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు.రూ.200 కోట్ల రూపాయిలు ఖర్చయ్యే ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఉంటాయి,ఇవి సాధారణంగా 20-25 ఎకరాల విస్తీర్ణంలో ఉంటాయని ఇప్పటికే రాష్ట్రంలో 78 పాఠశాలలకు ఆమోదం లభించిందని ఆయన తెలిపారు.తాజాగా పేదలు,అన్నివర్గాల ప్రజలు అధికంగా ఉండే ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల తర్వాత కనీసం15ఎకరాల విస్తీర్ణంలో ఈ సమీకృత గురుకుల పాఠశాలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను ఈ పాఠశాలలు అందిస్తాయని ఆయన తెలిపారు.
పేరుకు మాత్రమే జూబ్లీహిల్స్ నియోజకవర్గం పేరు ఉందని వాస్తవానికి ఈ నియోజకవర్గంలో పేదలు,నిరుపేదలే ఎక్కువ శాతం లో ఉన్నారని వీరి బాగోగులను గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని విద్య, వైద్యం గురించి ఆలోచన కూడా చేయలేదని మంత్రి పొంగులేటి అన్నారు.
కేవలం ఒక్కరోజు మాత్రమే ప్రచారాలకు మిగిలిఉందని,ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, యువరక్తం పనితీరు ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాలని సూచించారు.గత ప్రభుత్వం 8.19లక్షల కోట్ల రూపాయిలను అప్పుగా ఇచ్చిందని అయినప్పటికీ ఇందిరమ్మ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఆపలేదని అన్నారు. ప్రజల కష్టాన్ని దోచిన బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు.16 లక్షల రేషన్ కార్డులు, 14 లక్షల మంది పేర్లను కొత్తగా చేర్చడం,62 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడం తమ ప్రభుత్వ విజయాలన్నారు.
కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్‌తో పాటు లక్షకోట్ల అవినీతికి పాల్పడిన హరీష్‌రావు మళ్లీ పాడిందే పాటరా..అన్నట్లు పనికిమాలిన విమర్శలు చేస్తున్నారని పొంగులేటి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయానికి రావడం లేదన్న ఆరోపణను తిప్పికొడుతూ గతంలో ఎమ్మెల్యే ఎంపీలకు కూడా సచివాలయంలోకి రానివ్వని బిఆర్ఎస్ వారికి ఇప్పుడేం జరుగుతుందో తెలియడం లేదని, ఇప్పటికైనా మామా అల్లుల్లు ఫాంహౌస్‌లు దాటి రావాలని హితవు పలికారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు శంకర్‌నాయిక్,బల్మూరి వెంకట్,సిఎన్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మయన్మార్ సైబర్ నెట్‌వర్క్‌ల నుంచి 270 మంది భారతీయుల రక్షణ..



**ప్రజావినికిడి (హైదరాబాద్):** థాయ్‌లాండ్-మయన్మార్ సరిహద్దులోని మే సాట్ ప్రాంతంలో నిలిచిపోయిన 270 మంది భారతీయులను భారత రాయబార కార్యాలయాలు, థాయ్ ప్రభుత్వ సంస్థలు,భారత వాయుసేన ప్రత్యేక విమానాల సహాయంతో విజయవంతంగా భారతదేశానికి రప్పించారు.వీరిలో 26 మంది మహిళలు కూడా ఉన్నారు.ఈ భారతీయులు మయన్మార్‌లోని మయావడ్డీ ప్రాంతంలో సైబర్ మోసం కేంద్రాల్లో బలవంతంగా లేదా తప్పుదారి పట్టించి పనిచేయించబడ్డారని సమాచారం. చట్టవిరుద్ధంగా సరిహద్దు దాటినందుకు థాయ్ అధికారులు వీరిని నిర్బంధించగా, అనంతరం భారత మిషన్లు జోక్యం చేశారు.గత ఏడాది నుంచి ఈ విధమైన సైబర్ మోసం రాకెట్లలో చిక్కుకున్న1,000కి పైగా భారతీయులను కూడా భారత రాయబార కార్యాలయాలు రక్షించాయనీ పేర్కొంది.భారత రాయబార కార్యాలయాలు విదేశాల్లో ఉద్యోగాలకు వెళ్లే ముందు నియామక ఏజెంట్ల విశ్వసనీయత,కంపెనీ వివరాలు,ఒప్పంద నిబంధనలు పూర్తిగా చెక్ చేయాలని పౌరులకు సూచిస్తున్నాయనీ పేర్కొంది.అలాగే,థాయ్‌లాండ్‌కు వీసా-రహిత ప్రయాణం కేవలం పర్యాటకం, తక్కువకాల వ్యాపార చర్చలకే పరిమితం అని,ఉద్యోగాల కోసం దుర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు.

# రూ.7.50 లక్షల గంజాయి పట్టివేత



**ప్రజావినికిడి, (నాంపల్లి) :**
నేరాలను పసిగట్టి నియంత్రించాల్సిన పోలీసు హోంగార్డు తన విధులను మరచి గంజాయిని స్మగ్లర్ రూపంలో తనకారులోనే హైదరాబాద్ కు గంజాయిని తరలిస్తూ ఎక్సైజ్ ఎస్టిఎఫ్ సి టీం కు పట్టుబడ్డాడు. ఒడిస్సా మల్కాన్ గిరి జిల్లాలో ఉమాకాంత్ నాగర్ అనే వ్యక్తి తన వద్ద ఉన్నటువంటి 15.33 కేజీల గంజాయిని హైదరాబాదులో ఇవ్వాలని హోంగార్డుతో కాంటాక్ట్ కుదుర్చుకున్నాడు.
ఈ ఒప్పందం మేరకు పోలీస్ హోమ్ గార్డ్ నీలంబర్ మీర్కన్ తన కారులో గంజాయిని హైదరాబాద్ కు తీసుకొని వస్తున్నాడు.ఈ సమాచారం అందుకున్న ఎస్టిఎఫ్ సి టీం సిబ్బంది శనివారం ఉదయం రామోజీ ఫిలిం సిటీ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి కారును పట్టుకున్నారు.పట్టుకున్న కార్ లో గంజాయి ఆనవాళు ఎక్కడ కనిపించలేదు.పట్టు మొదలైన విక్రమార్కుల్లా కారు డిక్కీలో ఉన్నటువంటి స్టీఫెన్ టైర్ ను పరిశీలించారు. టైరును తీసేసి అందులో ఉన్నటువంటి టైర్ డెస్క్ లో నాలుగు గంజాయి పాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని తూకం వేయగా15.33 కేజీలుగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు.
ఈ కేసులో గంజాయిని తీసుకువచ్చినటువంటి హోంగార్డు నీలంబర్ మిల్కాను(50) కారు నడుపుకుంటూ వస్తున్నటువంటి సోనా కాలాను(35 ) అరెస్ట్ చేశారు.గంజాయి సరఫరా చేసినటువంటి ఉమాకాంత్ పై కూడ కేసు నమోదు చేశారు.
కారును గంజాయిని ఇద్దరు నిందితులను హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు సిటీం లీడర్ డిఎస్పి తులా శ్రీనివాసరావు తెలిపారు.గంజాయిని పట్టుకున్నటువంటి సి టీంను ఎక్సైజ్ అండ్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవ్వాజ్ ఖాసీం అభినందించారు.

# చేవెళ్ల రోడ్డు ప్రమాదం జరిగిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని భారత జాతీయ మహిళా సమైక్య నిరసన కార్యక్రమం..



**ప్రజావినికిడి,(చేవెళ్ల):**
శనివారం రోజు,8 11,25,రోజు చేవెళ్లలో,కార్యక్రమం,చేవెళ్ల రోడ్డు ప్రమాదం జరిగిన వారికి ప్రభుత్వం ఆదుకోవాలని భారత జాతీయ మహిళా సమైక్య గా నిరసన కార్యక్రమం భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది చేవెళ్ల నియోజకవర్గం ఆధ్వర్యంలో మంజుల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఫైమీద,హాజరు కావడం జరిగింది వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడే వాటి గురించి పట్టించుకునే ప్రభుత్వాలు సంఘటన జరగక ముందు చేసి ఉంటే ఈరోజు అదుర్ఘటన జరిగేది కాదు కనీసం ఇకనైనా ఇలాంటి ప్రమాదాలు జరగకముందే రోడ్డు విస్తరణను పెంచే విధంగా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి వారి కుటుంబాలకు అండగా నిలవాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి వరలక్ష్మి, నియోజకవర్గం మహిళా సమాఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలే మాగంటి సునీతమ్మను గెలిపిస్తాయి..

**ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**

**సోమాజిగూడ డివిజన్ లో 274 నుండి 282 బూత్ లలో ఎన్నికల ప్రచారం..**

**ప్రచారంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి..**





**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి సోమాజిగూడ డివిజన్లోని 274 నుండి 282 వరకు ఉన్న బూతులలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ,రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అదేవిధంగా ఇచ్చి తప్పిన వాగ్దానాలను ఓటర్లకు వివరించి,కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్స్ మహేష్ యాదవ్,శేఖర్,ప్రభుదాస్ దేవేందర్ రెడ్డి, షాద్నగర్ బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ,తాంద్ర విష్ణువర్ధన్ రెడ్డి, బాబురావు,భూత్ ఇన్చార్జులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేకు కట్ చేసి రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం షాద్ నగర్ కమ్యూనిటీ హాస్పటల్లో రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణను అభివృద్ధి పథంలో నడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మరో 15 సంవత్సరాలు సీఎంగా రేవంత్ రెడ్డి ఉండాని దేవున్ని కోరినట్లు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి రాష్ట్రానికి వన్నె తెస్తున్న గొప్ప వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# షాద్నగర్ పట్టణంలోనీ ఠాగూర్ హైస్కూల్లో ఘనంగా సైన్స్ ఫెయిర్






**ప్రజావినికిడి,(షాద్ నగర్):** పట్టణంలోని స్థానిక ఠాగూర్ హైస్కూల్లో శనివారం రోజు సైన్స్ ఫెయిర్ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.వివిధ శాస్త్రీయ అంశాలపై విద్యార్థులు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు, మోడల్స్ను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ,విద్యుత్ ఉత్పత్తి,నీటి సంరక్షణ,రోబోటిక్స్ వంటి విభాగాల్లో సృజనాత్మక ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ప్రముఖులు హాజరై విద్యార్థులను అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ అంజలి మాట్లాడుతూ,ఈ సైన్స్ ఫెయిర్ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడంలో మైలురాయిగా నిలుస్తుంది అన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మలబార్ గోల్డెన్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో

# బ్రైడల్ జ్యువలరీ "షో"

**దిల్ సుక్ నగర్లో8 నవంబర్ నుండి 16 నవంబర్ 2025 వరకు..**







**ప్రజావినికిడి,(దిల్సుక్ నగర్):** ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థ లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తమ బైడల్ జువెలరీ షోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ దిల్సుఖ్నగర్ షో రూమ్ లో ప్రారంభించారు.ఈ బ్రైడల్ జ్యువలరీ షో 8పి నవంబర్ 16 నవంబర్ 20 25 వరకు కొనసాగుతుంది ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు విభిన్న సంస్కృతులు సాంప్రదాయాలను ప్రతిదీస్తూ నవవధుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి..భారతదేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకునే అతిపెద్ద వేడుక ఎన్నో కుటుంబాలు ఎందరో బంధువులు విచ్చేయడం తమ ఆచార వ్యవహారాలతో ఒకరికొకరు గౌరవించుకోవడం ఆలఆలింగనాలు పలకరింపులతో కూడిన ఉద్దిజ్ఞ జ్ఞానాలు ఎటు చూసినా జన సందేహంతో అదొక పెద్ద వేడుక ఈ ఆదరణ పరిస్థితిని సైతం సానుకూల మార్గంలో ముందుకు తీసుకెళ్తూ నేటి వధువు కోసం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఒక సరికొత్త దూరాన్ని నిరకొల్పింది తన వివాహం తనకు ఎప్పటికీ సుమధురమని భావించేలా సందేశంతో ముందుకు వచ్చింది కొత్త పెళ్లికూతురు ఆనందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్.. అంతేకాకుండా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు హస్తకళ రూపాల ఆభరణాల బ్రాండ్ డిజైన్ వజ్రాభరణాల బ్రాండ్ మైన్ ఆన్ కట్ వజ్రభరణాల బ్రాండ్ ఎరా మొదలైనవి కూడా ప్రచారంలో చోటుచేసుకున్నాయి మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వన్ ఇండియా వన్ గోల్డ్ రేట్ అనే ప్రచారం ప్రారంభించింది ఇందులో భాగంగా భారతదేశ వ్యాప్తంగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్లలో ఒక ఉత్తమమైన ధర వినియోగదారులకు అందించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ నిబద్ధత లో భాగంగా తమ వినియోగదారులకు 12 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది కచ్చితంగా తయారీ ధర రాళ్ల బరువు నికర బరువు అదే విధంగా ఆభరణాల రాళ్లు విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి ఆభరణాలకు జీవితకాలం ఉచిత నిర్వహణ పాత బంగారు ఆభరణాలనుపి తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100% విలువ వజ్రభరణాలపై 100% విలువ లభిస్తుంది బంగారం మార్పిడి పై శూన్య తగ్గింపు నూరుశాతం బిఐఎస్ హాల్ మార్కుతో ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు బై బ్యాక్ గ్యారంటీ నాణ్యత ను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్ జీవితకాల నిర్వహణ బాధ్యతయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

**మలబార్ గోల్డ్ గురించి..**

విభిన్న వ్యాపారాల సమ్మెనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గ్రూప్ భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ నేడు 40 10 కి పైగా షో రూములు 14 కార్యాలయాలు డిజైన్ కేంద్రాలు ఫ్యాక్టరీలతో భారతదేశం ఆస్ట్రేలియా కెనడా యూకే యూఎస్ఏ మిడిల్ ఈస్ట్ వంటి 14 దేశాలలో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద జ్యువలరీ రిటైలర్ లో ఆరవ స్థానంలో నిలిచింది డేలైట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆప్ లగ్జరీ గుడ్స్ 20 23 ర్యాంకింగ్ లో 19వ స్థానం కైవసం చేసుకుంది.ఈ షోనుమన కస్టమర్ లు ఎండ్ శ్రేయెబిలాసల తో లంచింగ్ చేయడంజరిగింది. స్టోర్ హెడ్ షరీఫ్,శైలేష్ సిబ్బందితో ఈ కార్యక్రమం నిర్వహించారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న భక్తులు - భక్తులకు అన్నదానం చేసిన కట్ట ప్రవీణ్..**






**ప్రజావినికిడి , (షాద్ నగర్):** షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు,రాఘవేంద్రాచార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాలయంలో భక్తులు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. పట్టణానికి చెందిన కట్ట ప్రవీణ్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారికి దేవాలయ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,ఎంసాని నర్సింలు,అనుమారి వెంకటయ్య, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,యాదగిరి, రఘునందన్ రెడ్డి, క్యూసెట్ శ్రీనివాస్, సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,సుప్ప కృష్ణయ్య,యాదగిరి,పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,జగన్, గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్,రమేష్,రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తన అమ్మ పుట్టిన తేదీ సంఖ్యతో లాటరీ తీశాడు..

# పంట పండింది.. ఏకంగా రూ.240 కోట్లు...



**వేంసుర్/నవంబర్8 ప్రజావినికిడి**

సామాన్య కుటుంబంలో పుట్టిన యువకుడికి ఒక్క లాటరీ టికెట్ జీవితం మార్చేసింది. అమ్మ పుట్టిన తేదీ సంఖ్యతో కొనుగోలు చేసిన ఆ టికెట్ అతనికి అబుదాబిలోనే 240 కోట్ల అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఖమ్మం జిల్లా భీమవరం యువకుడు గొల్ల అనిల్కుమార్ పేరు తెలుగు రాష్ట్రాలలో మారుమోగుతోంది.తన అమ్మ పుట్టిన తేదీ సంఖ్యతో లాటరీ తీశాడు. పంట పండింది.. ఏకంగా రూ.240 కోట్లు ఒక సామాన్య కుటుంబంలో పుట్టిన యువకునికి లాటరీ అదృష్టాన్ని తెచ్చిపెట్టింది. ఒక్కసారిగా అతను సెలబ్రిటీ అయిపోయాడు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత చదువులు పూర్తి చేసి.. ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన ఆ యువకునికి అదృష్టం లాటరీ రూపంలో వరించింది. తన అమ్మ పుట్టిన తేదీ 11 సంఖ్యతో లాటరీ టికెట్ కొన్నాడు. ఆ అదృష్ట సంఖ్య 11 అతని జీవితాన్నే మార్చేసింది. ఏకంగా 240 కోట్ల రూపాయలు లాటరీ తగిలింది. ఏది ఏమైనా అదృష్టం అంటే ఇలా ఉండాలి అని ఆ ఊరి జనాలు చెప్పుకుంటున్నారు. తమ ఊరి వాడికి అబుదాబిలో 240 కోట్లు లాటరీ తగిలిందంటే.. మామూలు అదృష్టం కాదని.. తమకు గర్వంగా ఉందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు ఈ వార్త తెలుగు రాష్ట్రాల్లో తెగ వైరల్ అవుతుంది. ఒక్క లాటరీ టికెట్ సామాన్య యువకుడి జీవితాన్నే మార్చేసింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం భీమవరం గ్రామం పేరు ఇప్పుడు మారుమోగిపోతుంది. భీమవరం గ్రామానికి చెందిన గొల్ల అనిల్ కుమార్ అనే యువకుడు అబుదాబి దేశంలో ఏడాదిన్నరగా సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అక్కడ తన స్నేహితుల సూచనల మేరకు లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. తమ అమ్మ భూలక్ష్మి పుట్టిన తేదీ 11వ తేదీ కావడంతో.. దాన్నే లక్కీ నంబర్గా భావించి లాటరీ టికెట్ కొనుగోలు చేశాడు. ఆ సంఖ్య అతనికి కలిసొచ్చింది. ఏకంగా అదృష్టం కలిసి వచ్చి 240 కోట్ల లాటరీ తగిలింది. తన కుమారుడికి లాటరీ టికెట్ ద్వారా కోట్ల రూపాయలు వచ్చాయంటే తల్లిదండ్రులు నమ్మలేకపోతున్నారు. ఆ దేవుడే తమకు ఈ మేలు చేశాడని ఆనందపడుతున్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో
# సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఖమ్మంనవంబర్8 ప్రజావినికిడి** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఇతర నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూసీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు, ఖమ్మంతో పాటు జిల్లాలోని వివిధ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్ ను డీ కొట్టిన టిప్పర్ వాహనం
# తప్పిన పెను ప్రమాదం





**వేంసుర్/నవంబర్8 ప్రజావినికిడి** ఖమ్మం జిల్లా మర్లపాడు సెంటర్ లో ఆర్టీసీ బస్ ను డికొట్టాడంతో టిప్పర్ కు పెనుప్రమాదంతప్పింది. సత్తుపల్లి డిపో బస్ సత్తుపల్లి నుంచి భీమవరం మీదుగా తిరువూరు వెళ తుండగా మర్లపాడు రింగ్ సెంటర్లో సత్తుపల్లి నుండి విజయవాడ వెళ్తున్న లారీ బస్సుని ఢీకొట్టడం తో డ్రైవర్ కి మరో ప్రయాణికునికి గాయాలు అయ్యాయి, ఆ సమయం లో బస్ లో 10 మంది ప్రయాణికులు ఉన్నారు.బస్సులో ప్రయాణికులు తక్కువ ఉండటం వల్ల అందులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు. బస్ ను డీ కొని టిప్పర్ లారీ ఆగిపోవడం తో పెనుప్రమాదం తప్పింది. లేనిచో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని అక్కడ ఉన్న ప్రయాణికులు,స్థానికులు చెబుతున్నారు. వరసగా జరుగుతున్న బస్ ప్రమాదాలను చూసి ప్రజలు, ప్రయాణికులు ప్రయాణం అంటేనే వణికిపోతున్నారు.

## ఆధునిక పద్ధతులతో సాగు చేసి ఆదర్శంగా నిలిచిన కోటి రెడ్డి




**తల్లాడ/నవంబర్8 ప్రజావినికిడి** భారతీయ వరి పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు దినోత్సవంలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి చెందిన రైతు అయిలూరి కోటి రెడ్డి ఉత్తమ రైతు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం, వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. టి. సుచరితా దేవి మాట్లాడుతూ, కోటి రెడ్డి నేరుగా వరివిత్తే విధానం ద్వారా సాగు చేసి, ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబిస్తూ అధిక దిగుబడులు సాధించారని తెలిపారు. కొత్త వరి వంగడాలను ప్రయోగిస్తూ, తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ఆయనకు ఈ పురస్కారం లభించిందని పేర్కొన్నారు.రైతు కోటి రెడ్డి సాంకేతిక వ్యవసాయంలో చూపిన దూరదృష్టి, కృషి పట్ల ఉన్న నిబద్ధతకు ఈ అవార్డు గౌరవ సూచకమని తెలిపారు.

# రేవంత్‌లో జూబ్లీహిల్స్ భయం

## ఓడితే పది ఊడడం ఖాయం -ఇక్కడ గెలిపించేది హైదరాబాద్ అభివృద్దే

### మీడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,**నవంబర్8 ప్రజావినికిడి**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో భయం మొదలైందని.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తర్వాత పదవీగండం పొంచి ఉందని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి అజెండాపైనే జూబ్లీహిల్స్ ప్రజలు ఓటు వేయబోతున్నారని జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాగంటి గోపీనాథ్ తల్లితో ఎవరు మాట్లాడిస్తున్నారో అందరికీ తెలుసునన్నారు. రేవంత్ రెడ్డి ఓటమి భయంతో చేసే పనుల్లో ఇది ఒకటని.. రేవంత్ రెడ్డి డ్రగ్స్ మత్తులో మాట్లాడుతున్నట్లుగా ఉందన్నారు.÷శివంత్ రెడ్డి సీఎంగా వచ్చాక డ్రగ్స్ సంబంధ నేరాలు ఎక్కువయ్యాయని.. పోలీస్ కమిషనర్లే నేరాల రేటు పెరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపారన్నారు.సీఎం మానసిక స్థితి దెబ్బతిన్నట్లుందని.. సందర్భం లేకుండా మాట్లాడుతున్నారని.. ఆయనను చూసి సిగ్గు సిగ్గుపడేలా ఉందని విమర్శించారు. నిఘా పెట్టేందుకు కేసీఆర్ కమాండ్ కంట్రోల్ కడితే.. రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్‌లో కూర్చొని తమపై నిఘా పెడుతున్నాడని ఆయన ప్రశ్నించారు. ప్రగతిభవన్‌లో



బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. బు÷-లలెట్ ప్రూఫ్ కిటికీలు, కమాండ్ కంట్రోల్, సెక్రటేరియట్‌పై కమిషన్ వేయవచ్చు కదా.. బుల్లెట్ ప్రూఫ్ కిటికీలు చూపిస్తావా ప్రగతి భవన్‌ల ఎన్ని రూములున్నాయో చూపిస్తావా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఎవరూ తిట్టని విధంగా వైఎస్సార్‌ను, సోనియా గాంధీని తిట్టింది రేవంత్‌రెడ్డియేనన్నారు. ప్రైవేటు కాలేజీ యాజమాన్యాలను ఎన్ని రోజులు భయపెడుతావంటూ నిలదీశారు. ఏం చేసినా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవదని, రేవంత్ రెడ్డి చేసే తప్పులకు చరిత్ర క్షమించదన్నారు. రేవంత్ రెడ్డి నోటి దూలతో బీహార్ నుంచి వెల్లగొట్టే పరిస్థితి వచ్చిందని.. బిహార్ ఎన్నికల ప్రచారానికి రేవంత్ రెడ్డిని వద్దని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పిలిపించుకున్నారన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి పదవుల్లో ఉన్నారు కాబట్టి.. ఇద్దరు బ్యాడ్ బ్రదర్స్ అన్నారు. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఇద్దరూ మోదీ శిష్యులేనని.. తెలంగాణ అభివృద్ధి,హైదరాబాద్ అభివృద్ధి బాధ్యత రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, బండి సంజయ్ తీసుకోవాలని సూచించారు. హరీశ్‌రావుపై రేవంత్ చల్లర వ్యాఖ్యలు చేశారంటూ విమర్శించారు. పార్టీలో హోంగార్డ్, ఐపీఎస్, ఎవరు పెద్ద.. ఎవరు చిన్నా అని రేవంత్ హరీశ్ ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. సీఎం బాధతో తెలంగాణ పరువుపోతుందని.. ఇప్పటికైనా ఆయన తన భాష మార్చుకుంటే మంచిదంటూ హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, బూడిద భిక్షమయ్య గౌడ్, బీఆర్ఎస్ నేతలు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# క్లైమాక్స్‌లో ప్రచారం

- **జోరులో కాంగ్రెస్- కానరాని కేసీఆర్**
- **అభ్యర్థిని పట్టించుకోని బీజేపీ**
- **జూబ్లీహిల్స్‌లో రసవత్తరంగా ముక్కోణం**




హైదరాబాద్,**నవంబర్8 ప్రజావినికిడి**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ తేదీ సమీపించింది. ఆదివారం ప్రచారం ముగియనుంది. ఆయా రాజకీయపార్టీల ప్రచారం క్లైమాక్స్‌కు చేరింది. సోమవారం మైకులు మూగబోనున్నాయి. ఇంటింటి ప్రచారంలో అనేక మతులబులు జరిగే అవకాశాలు లేకపోలేదని సమాచారం. మూడు పార్టీల అభ్యర్థులు డబ్బును నీళ్లలా ఖర్చుపెడుతున్న నేపథ్యంలో గెలుపుపై అంచనాలు, ఊహాగానాలు పెరిగిపోతున్నాయి. వందల కోటు ఖర్చు పెడుతున్నాయనే ప్రచారం సైతం ఉంది. ఆయా మీడియా సంస్థలు, ఇతర ఏజెన్సీలు సర్వేలు సైతం నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ తరపున ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఇతర సీనియర్ నేతలు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. తమ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఏకరువు పెడుతున్నారు. రాజీవ్‌గాంధీ విజన్‌ను ఓటర్ల దృష్టికి తెస్తున్నారు. అదే బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ప్రచారానికి ఆపార్టీ అధినేత కేసీఆర్ రాకపోవడం గమనార్హం. హరీష్‌రావు తండ్రి చనిపోవడంతో కేటీఆరే అంతా తానై వ్యవహరిపస్తున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఇకపోతే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరపున స్థానిక కేంద్ర మంత్రులు, ఒకరిద్దరు ఇతరులు ప్రచారానికి వచ్చారు. కానీ కీలకమైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ వస్తానని చెప్పి రాలేదు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఎంపీ తేజస్వీ సూర్య, అన్నామల్లే, పురంధేశ్వరి తదితరులు సైతం ప్రచారంలో పాల్గొనలేదు. ఈ విషయంలో ఆ పార్టీలో అసంతృప్తి నెలకొందనే ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చెబుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోపినాథ్ మరణాన్ని సెంటిమెంట్ కింద వాడుకుంటూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గులాబీ నేతలు ఏజెండా చేస్తున్నారు. ఇక బీజేపీ విషయానికొస్తే దివంగత మాగంటి గోపినాథ్ మరణాన్ని కేంద్ర మంత్రి బండి సంజరుకుమార్ వివాదాస్పదం చేసే ప్రయత్నం చేశారు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఇదిలావుండగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఉప ఉన్నిక నేపథ్యంలో కీలక ప్రకటన చేశారు. ఈనెల 11 సాయంత్రం నుంచి 15వ తేదీసాయంత్రం వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రకటించారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలతోపాటు హొటళ్లు, రెస్టారెంటులు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని స్పష్ట చేశారు. కాగా జూబ్లీహిల్స్‌లో దాదాపు 4.01 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని ప్రభావితం చేసేందుకు మూడు పార్టీల అభ్యర్థులు నానాతిప్పలు పడుతున్నారు. 11న పోలింగ్ బూత్‌లకు ఓటర్లు వచ్చేలా అభ్యర్థులు వ్యక్తిగత శ్రద్ధతీసుకుంటున్నారు. బూత్‌లవారీగా ఇప్పటికే కమిటీలు వేసి రప్పించేందుకు శ్రమిస్తున్నారు. ఈ ముక్కోణపు పోటీపట్ల దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. సోషల్‌మీడియాను సైతం అభ్యర్థులు ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. అనేక ఊహాగానాల నేపథ్యంలో అటు పార్టీలు, ఇటు అభ్యర్థులు పోటాపోటీగా ఉప ఎన్నిక బరిని సవాల్‌గా తీసుకున్నారు.

# నేటితో జూబ్లీహిల్స్ ప్రచారానికి తెర

**నవంబర్8 ప్రజావినికిడి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టాక్ ఆఫ్‌ది స్టేట్‌గా మారింది. ఇక్కడి ఫలితాలు భవిష్యత్ రాజకీయ పరిణామాలకు సంకేతమని ప్రధాన పార్టీలు భావిస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో గెలుపు కోసం సర్వశక్తులూ ఒడ్డాయి. ఆదివారంతో (నేటితో) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. మిగిలిన కొన్ని గంటలనైనా తమ ప్రచార సమయాన్ని సద్వినియోగిం చుకోవాలని అన్ని పార్టీల నాయకులు గల్లీలు, బస్తీలు, రహదారులను సైతం వదలకుండా ప్రతి ఒక్కరినీ పలకరిస్తున్నారు. ఇక రహస్యంగా నేతలు జనాలతో భేటీ అవుతున్నారు. దాదాపు నెల రోజులపాటు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తమ అభ్యర్థుల గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేశాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నాయకులు గోపీనాథ్ భార్య సునీతను బరిలోకి దింపగా, కాంగ్రెస్ నుంచి వి.నవీన్ యాదవ్, బీజేపీ నుంచి లంకల దీపక్‌రెడ్డి పోటీలో ఉన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌తోపాటు బీజేపీ తమ అభ్యర్థి గెలుపు కోసం అన్ని విధాలా కసరత్తు చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, మేయర్, కార్పొరేషన్ చైర్మెన్‌లతోపాటు క్షేత్రస్థాయి కార్యకర్తలు పనిచేస్తుండగా, బీఆర్ఎస్ నుంచి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్‌రావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజరు, ఈటల రాజేందర్ వంటి ప్రముఖులు ప్రచారం నిర్వహిస్తు న్నారు. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న కాంక్షతో ప్రభుత్వంపై, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ విమర్శల వర్షం కురిపిస్తోంది. అభివృద్ధి, సంక్షేమంతోపాటు మాగంటి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఎలాగైనా విజయం సాధించాలన్న కసితో ఉన్న అధికార కాంగ్రెస్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరిగిన మొదటి ఉపఎన్నిక కంటోన్మెంట్ సిట్టింగ్ సీటును తమ ఖాతాలో జమ చేసుకున్నట్టే. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సైతం సత్తా చాటి నేటితో జూబ్లీహిల్స్ ప్రచారానికి తెర రాష్ట్రవ్యాప్తంగా ఓ మెసేజ్ పంపాలని ముఖ్యమంత్రి తోపాటు మంత్రులు ప్రచారం నిర్వహిస్తున్నారు.

**139 ప్రాంతాలు, 407 పోలింగ్ స్టేషన్లు**
జూబ్లీహిల్స్ పరిధిలో మొత్తం 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు. 139 లొకేషన్స్‌లో, 407 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. 38మంది సెక్టార్ అధికారులు, 2400 మంది పోలీస్ సిబ్బందితోపాటు ఇతర శాఖలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నవంబర్ 11న పోలింగ్ నిర్వహించనున్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు (ఈవీఏంలు), వీవీ




ప్యాట్(వీవీపీఏటీ) యంత్రాలను వినియోగిస్తున్నారు. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేస్తారు. 16తో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుంది.

**ఓటర్ల ఆదరణ ఎవరికో?**
జూబ్లీహిల్స్ అనగానే అందరికీ గుర్తుకొచ్చేది సంపన్నులుండే ప్రాంతం. కానీ, ఈ నియోజకవర్గంలో జనాభాలో అధికంగా ఉన్నది పేద, మధ్యతరగతి వర్గాలే. ఓటర్ల ఆదరణ ఎవరికి ఉండనుందో చర్చనీయాంశమైంది. ఈ నియోజకవర్గంలో ఏడు డివిజన్లు షేక్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, రహ్మత్‌నగర్, వెంగళరావునగర్, యూసుఫ్‌గూడ, సోమాజీగూడ ఉన్నాయి. అన్ని డివిజన్లలోనూ భిన్న తరగతుల ఓటర్లున్నారు. ఒక్కో డివిజన్‌లో ఒక్కోపార్టీకి ఆదరణ లభించే అవకాశం ఉంది. షేక్‌పేట డివిజన్‌లో దాదాపు 55వేల మంది ఓటర్లున్నారు. ఈ డివిజన్‌లో మైనార్టీలు అధికంగా ఉన్నారు. దిగువ మధ్యతరగతి వర్గాల వారున్నారు. బోరబండలో మైనార్టీలు, పేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు అధికంగా ఉన్నారు. ఇక్కడ 62వేలకుపైగా ఓటర్లున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అతి పెద్ద డివిజన్ రహ్మత్‌నగర్‌లో సుమారు 65వేల మంది ఓటర్లుండగా.. 60శాతం మంది మైనార్టీలున్నారు. ఇక్కడ బస్తీలు అధికంగా ఉంటాయి. ఎస్పీఆర్ హిల్స్‌లో సుమారు 23వేల మంది ఓటర్లుండగా, కార్మికనగర్‌లో 21వేల మంది ఓటర్లున్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో బస్తీలతోపాటు, కొన్ని కాలనీలున్నాయి. ఇక్కడ అపార్ట్‌మెంట్స్ కల్చర్ అధికంగా ఉంటుంది. అపార్టుమెంట్‌లలో సుమారు 12వేలకుపైగా ఓటర్లున్నారు. వీరంతా సైలంట్ ఓటర్లు. వెంగళరావు నగర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. వెంగళరావు నగర్‌లో కాలనీలు, బస్తీలే కీలకం. విద్యావంతులు అధికంగా ఉంటారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లో సినీ పరిశ్రమ వారు అధికంగా నివాసముంటారు. మధురానగర్‌తోపాటు కృష్ణానగర్, వెంకటగిరి, యాదగిరినగర్ బస్తీల సమాహారంగా యూసుఫ్‌గూడ డివిజన్ ఉంది. సుమారు 43వేల మంది ఓటర్లున్నారు. బస్తీలు, కాలనీలు, మైనారిటీలు, బీసీ, ముదిరాజ్‌లు ఇలా భిన్న వర్గాలున్నా ఈ నియోజకవర్గంలో ఓటర్లు ఉప ఎన్నికల్లో ఎవరివైపు మొగ్గుచూపుతారో చూడాల్సి ఉంది.

**నేటి నుంచి ఆంక్షలు అమలు : సీపీ**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సివి.సజ్జనార్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం (9వ తేదీ) సాయంత్రం 6 గంటల తరువాత ప్రచారాన్ని ముగించాలని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 144 సెక్షన్ కొనసాగుతుందని తెలిపారు. ఆదివారం సాయంత్రం 6గంటల నుంచి పోలింగ్ జరగనున్న 11వ తేదీ (మంగళవారం) సాయంత్రం 6గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. తిరిగి ఓట్ల లెక్కింపు జరిగే 14న ఉదయం 6గంటల నుంచి 15వ తేదీ సాయంత్రం 6గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. కౌంటింగ్ రోజు రహదారులు, జనావాసాల్లో బాణాసంచా కాల్చడం నిషేధమన్నారు. 200మీటర్ల పరిధిలో ఐదుగురు, అంతకంటే ఎక్కువ మంది గుమిగూడవద్దన్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఆల్‌ఖైదా అనుబంధ సంస్థ దురాగతం

## మాలీలో ఐదుగురు భారతీయల కిడ్నాప్



న్యూఢిల్లీ, **నవంబర్8 ప్రజావినికిడి** ఆఫ్రికా దేశం మాలీలో ఐదుగురు భారతీయులను ఉగ్రమూకలు కిడ్నాప్ చేశాయి. ఇది అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న మూకల పనేనని అక్కడి వార్గాలు చెబుతున్నాయి. స్థానికంగా ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్టు చేపడుతున్న సంస్థలో ఆ ఐదుగురు పనిచేస్తున్నారు. వారు కిడ్నాప్‌కు గురైన విషయాన్ని సంస్థ ధ్రువీకరించింది. రాజధాని బొమాకోలోని మిగతా భారతీయులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు సంస్థ ప్రతినిధి తెలిపారు. అయితే, ఈ విషయంపై అక్కడి ఉగ్రవాద సంస్థలు ఏవీ ఇంకా స్పందించలేదు.మాలీలో ప్రస్తుతం మిలటరీ జంటా పాలన సాగుతోంది. మరోవైపు అల్ ఖైదా, ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థలకు అనుబంధంగా పనిచేస్తున్న ఉగ్రమూకలు దేశంలో రణరంగం సృష్టిస్తున్నాయి. వారికి అడ్డుకట్ట వేయలేక సైన్యం నానా కష్టాలు పడుతోంది. అసలే ఆర్థికకష్టాల్లో ఉన్న దేశంలో అంతర్గత కుమ్ములాటలు పరిస్థితిని నానాటికీ దిగజారుస్తున్నాయి. అల్ ఖైదా అనుబంధ జేఎన్ఐఎమ్ ఉగ్రసంస్థ దేశంలోకి ఇంధనం రాకుండా అడ్డుకోవడంతో అవస్థలు తీవ్రమయ్యాయి. మాలీలో విదేశీయుల అపహరణలు నిత్యకృత్యంగా మారాయి. వర్గాల మధ్య కుమ్ములాటలతో మాలీ 2012 నుంచి అల్లకల్లోలంగా మారింది. సెప్టెంబర్‌లో కూడా జేఎన్ఐఎమ్ ఉగ్రవాదులు విదేశీయులను కిడ్నాప్ చేశారు. యూఏఈకి చెందిన ఇద్దరిని, ఒక ఇరాన్ దేశస్థుడిని బొమాకోకు సమీపంలో కిడ్నాప్ చేశారు. 50 మిలియన్ డాలర్లు ఇచ్చాక వారిని విడిచిపెట్టారు.

# గవర్నర్ ఎన్నికల్లో వివేక్ రామస్వామి

## సంపూర్ణ మద్దతు ప్రకటించిన ట్రంప్

న్యూయార్క్,**నవంబర్8 ప్రజావినికిడి**
ఇటీవల మూడు అమెరికా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారత సంతతి వ్యక్తులు గెలుపొందిన నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్రమత్తమయ్యారు. ఒహాయో గవర్నర్ ఎన్నికల్లో పోటీ పడుతున్న రిపబ్లికన్ నేత, భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి తన పూర్తి మద్దతు ప్రకటించారు. ఆయన సమ్‌థింగ్ స్పెషల్ అంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. వివేక్‌కు అండగా ఉండాలని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు. ఒహాయాలో ఇప్పటికే వివేక్ తన సత్తా చాటారని గుర్తు చేశారు. వివేక్‌పై ట్రంప్ మద్దతుదారులు కొందరు జాత్యాహంకారం ప్రదర్శిస్తున్న తరుణంలో ఈ పోస్టు ఆసక్తికరంగా మారింది వివేక్‌పై ప్రశంసలు కురిపిస్తూ డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఈ పోస్టు పెట్టారు. 'నాకు వివేక్ బాగా తెలుసు. అధ్యక్ష ఎన్నికల్లో నాతో పోటీ పడ్డారు. అతడు యువకుడు.. చాలా స్మార్ట్. మన దేశమంటే



ఆయనకు నిజంగా ఎంతో ఇష్టం' అని ప్రశంసలు కురిపించారు. ఒహాయో గవర్నర్ పదవికి పోటీ పడుతున్న వివేక్‌కు పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు. 'మీ రాష్ట్ర గవర్నర్‌గా వివేక్.. ఆర్థికాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారు. పన్నులు తగ్గించేందుకు, నిబంధనలను సరళతరం చేసేందుకు, మేడ్ ఇన్ యూఎస్ఏ విధానాన్ని ప్రోత్సహించేందుకు శ్రమిస్తారు' అంటూ స్పష్టంగా తన మద్దతు తెలిపారు.ఇంధన రంగంలో అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు, సరిహద్దు భద్రతను మరింత పటిష్టం చేసేందుకు వివేక్ కృషి చేస్తారని హామీ ఇచ్చారు. నేరాల నిర్మూలన, మిలిటరీ సిబ్బంది కోసం సంక్షేమ చర్యలు, లా అండ్ ఆర్డర్, ఎన్నికల వ్యవస్థ సమగ్రతను వివేక్ కాపాడతారని తెలిపారు. అమెరికా రాజ్యాంగంలోని రెండో అమెండ్‌మెంట్‌కు (తుపాకీని కలిగి ఉండే హక్కు) రక్షణగా నిలుస్తారని కూడా ట్రంప్ చెప్పారు. అమెరికన్లను వివేక్ ఎప్పుడూ నిరాశ పరచరని హామీ ఇచ్చారు. ఒహాయోకు అద్భుత గవర్నర్‌గా వివేక్ నిలుస్తారని తాను స్వయంగా హామీ ఇస్తున్నానని అన్నారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

**కుప్పం దశ మార్చేలా ప్రాజెక్టులు**

**22,330 మందికి ఉపాధి కల్పన**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

**పలు పరిశ్రమలకు శంకుస్థాపన**

**వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం**



అమరావతి**నవంబర్8 ప్రజావినికిడి** ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న 'మహిళా శక్తి భవన్' ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. "వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

# ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం



**నవంబర్8 ప్రజావినికిడి** ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది.ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుందని భావిస్తున్నారు.

# డిజిలాకర్‌కు ఏఐ టెక్నాలజీ..

## ఇకపై గ్లోబల్ వెరిఫికేషన్ కూడా!




న్యూఢిల్లీ,**నవంబర్8 ప్రజావినికిడి**
దేశంలో డిజిటల్ పాలనను మరో స్థాయికి తీసుకెళ్లేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేస్తోంది. ప్రముఖ డిజిటల్ డాక్యుమెంట్ ప్లాట్‌ఫామ్ అయిన 'డిజిలాకర్'లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత ఈ-కేవైసీ, గ్లోబల్ క్రెడెన్షియల్ వెరిఫికేషన్ వంటి అత్యాధునిక సేవలను ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ (%వీవత్%) శనివారం ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్లతో డిజిలాకర్ వినియోగం మరింత సులభతరం, సురక్షితం కానుంది. కేంద్ర ఐటీ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ ఇ-గవర్నెన్స్ డివిజన్ (%చీవ+ఱ%) 'డిజిలాకర్‌పై జాతీయ సదస్సు'ను నిర్వహించింది. ఈ సందర్భంగా డిజిలాకర్ భవిష్యత్ ప్రణాళికలను అధికారులు వివరించారు. కేవలం పత్రాలను భద్రపరిచే వేదికగానే కాకుండా.. పౌరులకు, వివిధ ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు మధ్య ఒక నమ్మకమైన వారధిగా (ట్రస్ట్ లేయర్) డిజిలాకర్‌ను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వ, విద్యా, పారిశ్రామిక రంగాల్లో డిజిలాకర్ పాత్రను ఈ సదస్సులో ప్రముఖంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కేంద్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ మాట్లాడుతూ.. "డిజిలాకర్ అనేది పౌరులను, ప్రభుత్వ విభాగాలను కలిపే ఒక నమ్మకమైన వేదిక. సురక్షితమైన, జవాబుదారీతనంతో కూడిన డిజిటల్ పాలనను ఇది సాధ్యం చేస్తుంది. ప్రతి డిజిటల్ లావాదేవీ విశ్వసనీయంగా, ప్రతి పౌరుడు సాధికారతతో ఉండే భవిష్యత్తును మేం కోరుకుంటున్నాం" అని వివరించారు.ఐటీ శాఖ అదనపు కార్యదర్శి అభిషేక్ సింగ్ మాట్లాడుతూ, డిజిలాకర్‌లో ఏఐ ఆధారిత ఈ-కేవైసీ, గ్లోబల్ క్రెడెన్షియల్ వెరిఫికేషన్ వంటి ఫీచర్లను తీసుకురావడం ద్వారా దీనిని పేపర్‌లెస్ పాలనలో ప్రపంచానికే ఒక ఆదర్శంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే మహారాష్ట్రలో పెన్షన్, ట్రెజరీ వ్యవస్థలతో, అస్సాంలో సేవా సేతు పోర్టల్ ద్వారా 500కు పైగా సేవలతో డిజిలాకర్‌ను విజయవంతంగా అనుసంధానించినట్లు అధికారులు పేర్కొన్నారు.డిజిలాకర్ అమలులో విశేషమైన ప్రగతి సాధించినందుకు గాను అసోం, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మేఘాలయ, కేరళ, మహారాష్ట్ర, మిజోరం రాష్ట్రాలను "డిజిలాకర్ యాక్సిలరేటర్స్"గా గుర్తించారు. డిజిలాకర్ ద్వారా పౌరులు తమ గుర్తింపు కార్డులు, ఆర్థిక పత్రాలు, సర్టిఫికెట్లను సురక్షితంగా యాక్సెస్ చేయడం, వెరిఫై

# రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

## శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

### రాజకీయా నేతలు, సినీ, క్రీడా ప్రముఖులు విష్

న్యూఢిల్లీ, **నవంబర్8 ప్రజావినికిడి** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు 56వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ .. తెలంగాణ సీఎం కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ట్వీట్ చేశారు. అటు రేవంత్ రెడ్డి రాజకీయ గురువు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ బర్త్ డే విషెస్ తెలియజేసారు. అటు సినీ రంగం నుంచి మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపారు. అటు సినీ రంగం నుంచి గతంలో లాగా ఎవరు బర్త్ డే విషెస్ ఇప్పటి వరకు చెప్పలేదు. తర్వాత చెబుతారా అనేది చూడాలి. అటు రేవంత్ మంత్రివర్గ సహచరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. రేవంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతారా లేదా అనేది చూడాలి. రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8 ఉమ్మడి పాలమూరు జిల్లాలో జన్మించారు.



మహబూబ్ నగర్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం.ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం చాలా పెద్దది. రేవంత్‌కు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. రేవంత్ రెడ్డికి భార్య, కుమార్తె, అల్లుడు మనవడు రియాన్ష్ రెడ్డి ఉన్నారు. రేవంత్‌కు రాజకీయంగా, వ్యాపారపరంగా సోదరులు అండగా నిలుస్తుండడం విశేషం. తొలి దశలో రేవంత్ రెడ్డి పెయింటింగ్ పని చేశారని అక్కడి గ్రామస్తులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు. అనంతరం వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమయ్యారు. ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన రేవంత్ రెడ్డి.. ఆర్‌ఎస్ఎస్‌కు చెందిన 'జాగృతి' అనే వార పత్రికలో పని చేశారు. ఆ క్రమంలో సంఘ్ పరివార్ తో రేవంత్‌కు మంచి అనుబంధం ఉంది. తదనంతరం అప్పటి టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్)లో చేరి కార్యకర్తగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో రేవంత్ గులాబీ కార్యకర్తగా చురుగ్గా పాల్గొన్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత మాజీమంత్రి హరీశ్ రావు వెంట రేవంత్ రెడ్డి తిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీచేసిన రేవంత్ రెడ్డి అప్పటి టీఆర్ఎస్ పార్టీ మద్దతుగా గెలిచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్సీ ఓటు విషయంలో ఓటుకు నోటుకు పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ కేసులో అరెస్ట్ కావడం రేవంత్ జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. ఇప్పటికీ ఈ కేసులో కోర్టులో పెండింగ్ లో ఉంది. అదృష్టం వెన్నంటి ఉండి చిన్న వయసులో పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. దీంతో ఆయన తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరించడం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం.. దురుసు ప్రవర్తన, భాష అనేది రేవంత్ రెడ్డికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయి.

# టీ20 క్రికెట్‌లో అభిషేక్ శర్మ ప్రపంచ రికార్డు



టీమీండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అరుదైన ఘనత సాధించాడు. అంతర్జాతీయ టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా (బంతుల పరంగా) 1000 పరుగులు చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ఆసీస్‌తో ఐదో టీ20 మ్యాచ్‌లో వ్యక్తిగత స్కోరు 11 పరుగుల వద్ద అభిషేక్ శర్మ ఈ ఘనత అందుకున్నాడు.భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ప్రపంచ క్రికెట్‌లో చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరిగిన ఐదవ టీ20 మ్యాచ్‌లో అతను టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 1000 పరుగుల మైలురాయిని తక్కువ బంతుల్లో పూర్తి చేసి కొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. 24 ఏళ్ల ఈ ఎడమచేతి వాటం బ్యాటర్.. 528 బంతుల్లోనే 1000 పరుగులు పూర్తి చేశాడు. ఈ రికార్డు ఇంతకుముందు ఆస్ట్రేలియా బ్యాటర్ టిమ్ డేవిడ్ పేరిట ఉండేది. టిమ్ డేవిడ్ 569 బంతుల్లో 1000 పరుగులు సాధించాడు.అభిషేక్ శర్మ ఈ ఘనతను సాధించడం ద్వారా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ రికార్డును కూడా అధిగమించాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో ఈ మైలురాయిని చేరుకున్నాడు. అభిషేక్ శర్మ 29 మ్యాచ్‌లలో 28 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేశాడు. విరాట్ కోహ్లీ 29 మ్యాచ్‌ల్లో 27 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు పూర్తి చేసి వేగవంతమైన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఇప్పుడు అభిషేక్ రెండవ స్థానంలో నిలిచాడు.

# కేకేఆర్ నుండి బడా ప్లేయర్లు అవుట్..



గత ఐపీఎల్ సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు నిరాశపరిచింది. అజింక్య రహానే నాయకత్వంలోని ఈ జట్టు పాయింట్ల పట్టికలో ఎనిమిదో స్థానంలో నిలిచింది. మూడుసార్లు ఐపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన ఈ జట్టు 2024లో తమ ప్రదర్శనకు దగ్గరగా కూడా రాలేదు, శ్రేయాస్ అయ్యర్ వారిని మూడో టైటిల్‌కు నడిపించాడు. అయితే, ఈ సీజన్‌లో ఫ్రాంచైజీకి కొన్ని ఆశాజనకమైన సంకేతాలు కనిపిస్తున్నాయి, ముఖ్యంగా యువ ఆటగాళ్ల నుండి. ఐపీఎల్ 2026 వేలానికి ముందు, జట్లు నవంబర్ 15 గడువులోగా తమ ఆటగాళ్ల రిటెన్షన్‌లను ఖరారు చేసుకోవాలి. వేలం డిసెంబర్‌లో జరుగుతుంది. కానీ వేదిక ఇంకా నిర్ణయించబడలేదు. ఐపీఎల్ వేలానికి ముందు, కెకెఆర్ నిలుపుకోగల ఐదుగురు యువ ఆటగాళ్లను పరిశీలిద్దాం.23 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఐపీఎల్ 2024లో తన అద్భుతమైన సీజన్ నుండి వేగంగా పుంజుకున్నాడు. అప్పటి నుండి ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ భారతదేశానికి అన్ని ఫార్మాట్లలో ప్రాతినిధ్యం వహించాడు మరియు తన మాజీ కెకెఆర్ కోచ్, ప్రస్తుత భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నమ్మకాన్ని సంపాదించాడు. 2025 ఐపీఎల్‌లో 13 మ్యాచ్‌ల్లో 29.86 సగటుతో అతను 15 వికెట్లు పడగొట్టాడు, అయితే 2024లో అతని ప్రదర్శన చాలా మెరుగ్గా ఉంది. 2026 ఐపీఎల్‌కు ముందు కెకెఆర్ రాణాను నిలుపుకోవచ్చు.కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ వైభవ్ అరోరా ఐపీఎల్ 2025లో కెకెఆర్‌లో అగ్రగామి వికెట్ టేకర్‌గా తనను తాను స్థిరపరచుకున్నాడు. హర్షిత్ రాణా మాదిరిగానే, అతను 2024లో కూడా అద్భుతమైన సీజన్‌ను సాధించాడు మరియు మెగా వేలంలో ?1.80 కోట్లకు తిరిగి కొనుగోలు చేయబడ్డాడు. అరోరా 12 మ్యాచ్‌ల్లో 17 వికెట్లు పడగొట్టి కెకెఆర్ జట్టులో అంతర్భాగంగా స్థిరపడ్డాడు. ఇప్పటివరకు 40 %ఖూా% మ్యాచ్‌ల్లో అతను 36 వికెట్లు పడగొట్టాడు. రింకు సింగ్‌ను ?13 కోట్లకు అట్టిపెట్టుకుంది. గత సీజన్‌లో ఫినిషర్‌గా రింకు సింగ్ పేలవంగా ఆడాడు. 2023లో 474 పరుగుల సీజన్‌తో తనను తాను స్థిరపరచుకున్న తర్వాత, ఉత్తరప్రదేశ్ బ్యాట్స్‌మన్ నిలకడగా పేలవంగా ఆడాడు. 2025లో, అతను 13 మ్యాచ్‌ల్లో 29.42 సగటుతో 206 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే, రింకు సింగ్‌ను వదులుకునే మూడ్‌లో లేదు. వారు అతన్ని భవిష్యత్ ఫినిషర్‌గా చూస్తారు.21 ఏళ్ల అంగ్‌క్రిష్ రఘువంశీ 2025 సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు, 12 మ్యాచ్‌ల్లో 33.33 సగటుతో 300 పరుగులు చేశాడు. అతను అత్యంత నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు మరియు తన విలువను పదే పదే నిరూపించుకున్నాడు. ఈ ముంబై బ్యాట్స్‌మన్ ఇప్పటివరకు లీగ్‌లో కేవలం రెండు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. అతను జట్టు కీలక బ్యాట్స్‌మెన్‌లలో ఒకరిగా స్థిరపడ్డాడు మరియు అతను ఉండటం దాదాపు ఖాయం.

# అమ్మాయిలపై కనక వర్షం..

తొలిసారి వన్డే ప్రపంచకప్ గెలుచుకొని సరికొత్త చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెటర్లపై కనక వర్షం కురుస్తోంది. దేశ రాజధానిలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన తర్వాత స్వస్థలాలకు చేరుకున్న ప్లేయర్లకు ఘన స్వాగతం లభించింది. ఆటగాళ్లకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నగదు ప్రోత్సాహకాల అందజేత కొనసాగుతోంది.ఇప్పటికే భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) రూ. 51 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను ప్రకటించింది. ఈ నజరానాకు అదనంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, క్రికెట్ అసోసియేషన్స్ భారీ క్యాష్ ప్రైజ్‌తో సత్కరిస్తున్నాయి. భారత మహిళా క్రికెట్ టీమ్‌లో మరే ప్లేయర్‌కు దక్కని జాక్ పాట్ లెఫ్టార్మ్ స్పిన్నర్, తెలుగు తేజం శ్రీచరణికి దక్కింది. శ్రీచరణికి గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు, ఏసీఏ ప్రెసిడెంట్, ప్రతినిధులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. తన నివాసంలో కలిసిన శ్రీ చరణికి ఏపీ సీఎం చంద్ర బాబు నాయుడు వరాల జల్లు కురిపించారు.భారత మహిళల జట్టులో ఏ ప్లేయర్‌కు కూడా ఈ స్థాయిలో రివార్డ్ లభించలేదు. తమ రాష్ట్రానికి చెందిన స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, రాధా యాదవ్‌లకు రూ. 2.25 కోట్ల చొప్పున నగదు బహుమతిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవంద్ర ఫడ్నవీస్ ప్రకటించారు. ఆయన స్వయంగా ప్లేయర్లను సత్కరించారు. తమ రాష్ట్రానికే చెందిన హెడ్ కోచ్ అమోల్ ముజుందార్‌కు రూ. 22.5 లక్షలు, బౌలింగ్ కోచ్ ఆవిష్కార్ సాల్వి, మాజీ దిగ్గజం డయానా ఎడుల్జీ, అనలిస్ట్ అనిరుద్ధ దేశ్ పాండే, అపర్ణ గంభీర్, మిహిర్ ఉపాధ్యాయ్, పూర్వ కాటే, మమత షిరురుల్లాలకు ఒక్కొక్కరికి రూ. 11 లక్షల చొప్పున బహుకరించారు.క్రాంతి గౌడ్‌కు మధ్యప్రదేశ్ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఆమె తండ్రిపై ఉన్న పాత సస్పెన్షన్‌ను ఎత్తివేస్తామని హామీ ఇచ్చింది.

# సిరీస్ నెగ్గిన సూర్య సేన




## భారత్, ఆస్ట్రేలియా చివరి టీ20 రద్దు

భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య కీలకంగా మారిన చివరిదైన ఐదవ %ు%20 మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. ఈ టీ20 మ్యాచ్‌లో కేవలం 4.5 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఇండియా ఓపెనర్లు 4.5 ఓవర్లలో 52 పరుగులు చేసి దూకుడు కొనసాగించారు. కానీ గబ్బాలో వర్షం కురవడంతో మ్యాచ్ మొదట తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంతకీ వర్షం తగ్గకపోవడం, కొన్ని ఓవర్లపాటు సైతం నిర్వహించే అవకాశం లేకపోవడం.. చాలా సమయం వృథా కావడంతో 5వ టీ20 మ్యాచ్ రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది.బ్రిస్బేన్‌లోని చారిత్రాత్మక గబ్బా స్టేడియంలో సిరీస్‌లో కీలకమైన 5వ %ు20×% మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. దాంతో భారత్ ఫస్ట్ బ్యాటింగ్ కు దిగింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ భారత ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. కచ్చితంగా సిరీస్ నెగ్గాలన్న కసితో విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆసీస్ బౌలర్లను ఎదుర్కొని బ్యాట్‌లు ఝుళిపించడం ప్రారంభించారు. తొలి రెండు ఓవర్లలో 19 పరుగులు చేసిన ఓపెనర్లు, నాలుగు ఓవర్లలోనే స్కోరు 47కి తీసుకెళ్లారు. ఐదవ ఓవర్ కొనసాగుతుండగా వర్షం మొదలైంది. ఆ ఓవర్లో చివరి బంతి వేయడానికి ముందు భారీ వర్షం కారణంగా ఆట తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు రెండు గంటల 15 నిమిషాల పాటు మ్యాచ్ తిరిగి ప్రారంభం కాకపోవడంతో, నిర్వహించే అవకాశం లేదని సిరీస్ లో కీలకమైన చివరి టీ20 మ్యాచ్ రద్దు చేసినట్లు ప్రకటించారు. ఈ టీ20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దు కావడం తెలిసిందే. 161.38 స్ట్రైక్ రేటుతో 163 పరుగులు చేసిన భారత ఓపెనర్ అభిషేక్ శర్మ ప్లే ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు. సిరీస్ లో అతడి అత్యధిక స్కోరు 68. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో భారత్ ఇటీవల వన్డే సిరీస్ కోల్పోయింది. అయితే టీ20 సిరీస్ నెగ్గాలని ఆశించిన సూర్యకుమార్ యాదవ్ సేనకు ఊరట లభించింది. వన్డే సిరీస్ ఓటమికి టీ20 సిరీస్ గెలుపుతో టీమిండియా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియాతో గబ్బాలో ఐదవ టీ20 మ్యాచ్ జరగాల్సి ఉండగా.. కేవలం 4.5 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యం కావడంతో మ్యాచ్ రద్దు చేశారు. భారీ వర్షం కారణంగా ఆస్ట్రేలియాకు కీలకమైన చివరి టీ20 రద్దు అయింది. దాంతో చివరి మ్యాచ్ రద్దయిన భారత్ 2-1 తేడాతో ఆస్ట్రేలియాపై టీ20 సిరీస్ సాధించింది. తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండవ టీ20 మ్యాచ్ లో ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 3వ %జ%20 మ్యాచ్ లో ఇండియా 5 వికెట్లతో విజయం సాధించింది. నాల్గవ %జ%20 మ్యాచ్ లోనూ భారత్ గెలుపొందింది. బ్రిస్బేన్ లోని గబ్బాలో 5వ టీ20 మ్యాచ్ సైతం వర్షార్పణం కావడంతో సిరీస్ భారత్ సొంతం చేసుకుంది. కాగా ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. చూడటానికి మంచి పిచ్‌లా కనిపిస్తోంది. ఈ గొప్ప స్టేడియంలో ఆడటం ఎప్పుడూ మంచి అనుభూతిని ఇస్తుంది. ఈ సిరీస్‌ను డ్రా చేసేందుకు ఈ మ్యాచ్ మాకు మంచి అవకాశం. ఈ సిరీస్‌లో ఇప్పటికే చాలా ఆడాం. ఇరు జట్లు గొప్ప ప్రదర్శన చేసాయి. గత మ్యాచ్‌లో పిచ్ కండిషన్స్ విభిన్నంగా ఉన్నాయి. భారత్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. ఈ మ్యాచ్ పరిస్థితులు వేరు. తుది జట్టులో ఎలాంటి మార్పులు చేయలేదు.'అని మిచెల్ మార్ష్ చెప్పుకొచ్చాడు.'మ్యాచ్‌లు ఓడిపోనంత వరకు టాస్ ఓడినా పోయిదేం ఏం లేదు. టాస్‌తో సంబంధం లేకుండా మేం మా సత్తా చాటాలనుకుంటున్నాం. జట్టు లక్ష్యాన్ని అర్థం చేసుకోవడం ఎప్పుడైన కీలకం. గత మ్యాచ్‌లో ఆ వికెట్ 200 పరుగులు చేసేది కాదని బ్యాటర్లంతా గ్రహించారు. గత మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో రాణించాం. అదే ప్రదర్శనను కొనసాగించాలనుకుంటున్నాం.ద్వైపాక్షిక సిరీస్‌లు గెలవడం ఎప్పుడైనా మంచిదే. అదే సమయంలో ఎలాంటి కాంబినేషన్‌తో బరిలోకి దిగాలనేది కూడా కీలకమే. పొట్టి ఫార్మాట్‌లో ఓపెనర్లు మినహా ప్రతీ ఆటగాడు ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేసేందుకు సిద్దంగా ఉండాలి. తుది జట్టులో ఒక మార్పు చేశాం. తిలక్ వర్మకు రెస్ట్ ఇచ్చి రింకూ సింగ్‌ను తీసుకున్నాం. రింకూ సింగ్‌కు అవకాశం ఇవ్వాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.

# త్యాగాలు చేసిన వారికే గౌరవం..

**• భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్**




నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత మహిళల జట్టు చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాను ఓడించి టీమిండియా తొలిసారిగా ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. ఈ చారిత్రక విజయాన్ని సాధించిన తర్వాత, జట్టు సభ్యులు దిగ్గజ మాజీ క్రికెటర్లు మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామిలకు ట్రోఫీని అందించి అద్భుతంగా వేడుక చేసుకున్నారు. ఈ భావోద్వేగ ఘట్టంపై భారత మహిళల జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా స్పందించారు. నవంబర్ 2 న డీవై పాటిల్ స్టేడియంలో ఫైనల్ మ్యాచ్ ముగియగానే, దీప్తి శర్మ బౌలింగ్‌లో నాడిన్ డి క్లెర్క్ క్యాచ్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ అందుకోగానే, భారత మహిళల జట్టు చారిత్రక విజయం నమోదు చేసింది. భారత్ తొలిసారిగా ప్రపంచకప్‌ను గెలుచుకోవడంతో స్టేడియం మొత్తం అభిమానుల జయధ్వానాలతో దద్దరిల్లిపోయింది. ట్రోఫీని అందుకున్న వెంటనే, హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని జట్టు తమ విజయాన్ని వారికి ముందు వచ్చిన, భారత మహిళా క్రికెట్ కోసం ఎంతో కృషి చేసిన మిథాలీ రాజ్, ఝులన్ గోస్వామి, అంజుమ్ చోప్రా వంటి మాజీ ఆటగాళ్లకు అంకితం చేసింది. ఈ గౌరవ సన్మానం గురించి హర్మన్‌ప్రీత్ కౌర్ మొదటిసారిగా ఐసీసీ రివ్యూ ప్లాట్‌ఫామ్‌పై స్పందించారు. ఈ చర్య వెనుక గల ఉద్దేశాన్ని ఆమె వివరించారు. "గతంలో కష్టపడి, పోరాడిన వారందరినీ మేము కేవలం గౌరవించాలని అనుకున్నాము. అనేక కష్టాలను ఎదుర్కొని, మహిళల క్రికెట్‌ను ఈ స్థాయికి తీసుకురావడంలో కృషి చేసిన వారిని మేము గుర్తించాలనుకున్నాము." అని హర్మన్ ప్రీత్ తెలిపారు. అంతకుముందు ప్రపంచకప్‌లో ఓడిపోయినప్పుడు తాము చాలా బాధపడ్డామని, ముఖ్యంగా అది ఝులన్ దీ, మిథాలీ దీలకు చివరి ప్రపంచకప్ కావడంతో వారి కోసం గెలవలేక పోయామని తానూ, స్మృతి మంధాన కూర్చుని చర్చించుకున్నట్లు ఆమె గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ప్రపంచకప్ గెలిస్తే, ఆ క్షణాన్ని మాజీ ఆటగాళ్లతో పంచుకోవాలని అప్పుడే నిర్ణయించుకు న్నట్లు హర్మన్‌ప్రీత్ కౌర్ వెల్లడించారు. "మేము భవిష్యత్తులో గెలిస్తే, వారు తప్పనిసరిగా స్టేడియంలో ఉండేలా చూసుకోవాలని నిర్ణయించుకున్నాము. వారి ముందు ఆ ట్రోఫీ క్షణాన్ని మేము బంధించాలని నిజంగా కోరుకున్నాము. అది మాకు చాలా చాలా ప్రత్యేకమైన క్షణం" అని హర్మన్‌ప్రీత్ చెప్పారు. ఆ సమయంలో అక్కడ మిథాలీ, ఝులన్ సహా అందరూ ఉండటం తమకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని, వారి లేకుండా ఈ విజయ క్షణాన్ని తాము అస్సలు ఊహించుకోలేదని హర్మన్‌ప్రీత్ కౌర్ ఎమోషనల్‌గా వ్యాఖ్యానించారు.

# ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనతో ఈ విజయం



సమష్టి ప్రదర్శనతోనే ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌ను కైవసం చేసుకున్నామని టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అన్నాడు. టీ20 ప్రపంచకప్ ముందు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి బలమైన జట్లతో ఆడటం మెగా టోర్నీకి గొప్ప సన్నాహకంగా మారుతుందని తెలిపాడు. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానం వేదికగా శనివారం జరిగిన ఆఖరి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయ్యింది.దాంతో ఈ సిరీస్‌ను 2-1తో టీమిండియా కైవసం చేసుకుంది. వర్షం కారణంగా ఈ ఐదు టీ20ల సిరీస్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌గా మారిపోయింది. తొలి మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ విజయానంతరం మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. తమ ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనతో ఈ విజయం సాధ్యమైందని తెలిపాడు.'కాన్‌బెర్రాలో జరిగిన తొలి మ్యాచ్ కూడా పూర్తవ్వాలని కోరుకున్నాం. కానీ వర్షం మన నియంత్రణలో లేని విషయం. ఈ సిరీస్‌లో మా ఆటగాళ్లంతా సహకరించిన తీరు, ముఖ్యంగా 0-1తో వెనుకంజలో నిలిచిన స్థితి నుంచి మేం పుంజుకున్న విధానం అద్భుతం. ఈ గెలుపు క్రెడిట్ ఆటగాళ్లదే. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాకు ఇది గొప్ప సిరీస్. పేసర్లు, స్పిన్నర్లు అద్భుతంగా రాణించారు. బుమ్రా-అర్ష్‌దీప్ సింగ్‌లది చాలా ప్రమాదకరమైన కాంబినేషన్.అక్షర్, వరుణ్ కూడా తమ బలాన్ని ప్రదర్శిస్తున్నారు. గత మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్ కూడా రాణించాడు. మా ఆటగాళ్లంతా ఇప్పటికే చాలా టీ20 క్రికెట్ ఆడారు. జట్టు కోసం ఏమైనా చేయగలరు. జట్టులోని ఆటగాళ్లంతా అద్భుతంగా రాణిస్తున్నందున తుది జట్టు ఎంపిక స్వీట్ హెడెక్ మారింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ వంటి మూడు బలమైన జట్లతో ఆడటం.. ప్రపంచకప్ టోర్నీకి గొప్ప సన్నాహకంగా ఉంటుంది.ఇటీవల భారత మహిళల జట్టు ప్రపంచకప్ గెలిచినప్పుడు వారికి అసాధారణమైన ప్రేక్షకాదరణ లభించింది. సొంతగడ్డపై ఆడుతున్నప్పుడు సహజంగానే చాలా ఒత్తిడి ఉంటుంది. కానీ అదే సమయంలో గెలవాలనే ఉత్సాహం, బాధ్యత కూడా కలుగుతోంది. దేశంలో ఎక్కడ ఆడినా ప్రేక్షకుల నుంచి మద్దతు లభిస్తుంది. టీ20 ప్రపంచకప్ ఒక అద్భుతమైన సవాల్. కానీ ఈ టోర్నీకి ఇంకా చాలా సమయం ఉంది. ఇంకా రెండు ముఖ్యమైన సిరీస్‌లు ఆడాలి. ఇంకా చాలా విషయాలను చూడాల్సి ఉంది. ప్రపంచకప్ మరింత రసవత్తరంగా ఉంటుందని మాత్రం నేను కచ్చితంగా చెప్పగలను.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. సౌతాఫ్రికాతో పాటు ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్ గెలిచిన భారత కెప్టెన్‌గా సూర్య రికార్డ్ సాధించాడు.

# రాజ్‌తరుణ్ హీరోగా చిరంజీవ

## దర్శకత్వ కోరిక తీర్చుకున్న జబర్దస్త్ అదిరే అభి

'జబర్దస్త్'తో బుల్లితెర ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన వేణు, ధన్‌రాజ్‌లాంటి కమెడియన్లు.. దర్శకులుగా ఎమోషనల్ చిత్రాలు తీసి మెప్పించారు. అదే షోతో సందడి చేసిన అదిరే అభి (అభినయ కృష్ణ) డైరెక్టర్ కావాలన్న తన ఎన్నో ఏళ్ల కలను 'చిరంజీవ'తో నెరవేర్చుకున్నారు. సోషియో ఫాంటసీ టచ్‌తో ఎంటర్‌టైనర్‌గా దాన్ని రూపొందించారు. రాజ్‌తరుణ్ హీరో, కుషిత కల్లపు హీరోయిన్‌గా తీసిన మూవీ ఓటీటీ 'ఆహా' లో రిలీజ్ అయింది. హైదరాబాద్‌కు చెందిన శివ (రాజ్‌తరుణ్)కు దూకుడెక్కువ. ఆ వేగమే అతడిని అంబులెన్స్ డ్రైవర్‌ని చేస్తుంది. ఇతరుల ఆయుష్షు ఎప్పటి వరకూ ఉందో తెలుసుకునే పవర్ తనకు ఉందని ఓ రోడ్డు ప్రమాదంతో శివకు అర్థమవుతుంది. దాన్ని 'క్యాష్' చేసుకుని, తన అప్పులన్నీ తీర్చేయాలని నిర్ణయించుకుంటాడు. కార్పొరేటర్ సత్తు పహిల్వాన్‌తో ఓ డీల్ మాట్లాడతాడు. ఆ ఒప్పందమేంటి? డబ్బు కోసం అలా చేయడం తప్పని భావించిన తర్వాత శివ ఏం చేశాడు? ఓ భారీ ప్రమాదం నుంచి ఎంతోమందిని రక్షించేందుకు ప్రయత్నించిన శివకీ, స్థానిక ఎమ్మెల్యేకీ ఉన్న వైరం ఏంటి? తోటి మనిషి ఆయుష్షు ఎంతో చెప్పే వరం శివకు ఎలా వచ్చింది? తదితర అంశాల సమాహారమే 'చిరంజీవ'.అకాల మరణం చెందిన హీరో నరకానికి వెళ్లి.. యముడిని ప్రశ్నించడాన్ని, యముడే భూమ్మీదకు రావడాన్ని కొన్ని చిత్రాల్లో చూశాం. 'చిరంజీవ' కూడా అలా యముడి చుట్టూ అల్లుకున్న కథే. కానీ, ఇందులో ఆయన గురించి చెప్పే సన్నివేశాలే తప్ప ప్రత్యేకంగా పాత్రంటూ ఉండదు. మనిషి చావుకు నిజంగా యమధర్మారాజే కారకుడా? అని ప్రశ్నించుకునేలా చేస్తుందీ చిత్రం.




హీరో పొందిన వరం గురించి సినిమా ప్రారంభంలోనే తెలుస్తుంది. దాన్ని ఎలా వాడాడన్నదే కీలకం. అంబులెన్సు డ్రైవర్‌గా కథానాయకుడి పరిచయం, వెహికల్‌ను వేగంగా నడపకపోవడాన్ని కారణంగా చెబుతూ మృతుల బంధువులు అతడితో వాగ్వాదానికి దిగడం, దాంతో అతడు మరో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేయడం.. ఇలా సరదా సన్నివేశాలతో ప్రారంభమవుతుందీ సినిమా. చిన్న ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌తోనే శివ బాల్యం, కుటుంబ నేపథ్యం, అతడిది మామూలు జాతకం కాదని ప్రేక్షకుడికి అర్థమవుతుంది. అయితే కథను 'యమలోకా'నికి షిఫ్ట్ చేయకుండా జనజీవన స్రవంతి చుట్టూనే తిప్పారు. అందుకే ఇందులో విజువల్స్ కన్నా వాస్తవానికే అధిక ప్రాధాన్యముంది. తనకున్న వరమేంటో ఒకానొక సమయంలో గ్రహించిన శివ.. దాని ద్వారా డబ్బులు సంపాదించే ప్రయత్నాలు నవ్వులు పూయిస్తాయి. అయితే, లాజిక్స్ పట్టించుకోకపోతేనే అందులోని ఫన్ ఆస్వాదించగలం. అనుకోకుండా ఓ గుడికి వెళ్లిన శివలో మార్పు వచ్చినప్పటి నుంచి కథ మరో టర్న్ తీసుకుంటుంది. దాని కోసం అల్లుకున్న ఎమోషనల్ సీన్లు పెద్దగా ప్రభావం చూపవు. ఎమ్మెల్యే- శివల మధ్య చిత్రీకరించిన ఘర్షణ సీక్వెన్స్‌లోనూ కామెడీని జోడించడంతో అది ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయింది. తన బాడీ లాంగ్వేజ్‌కు తగ్గ రోల్ కావడంతో రాజ్ చెలరేగిపోయారు. హీరోయిన్ కుషిత కల్లపు అందం, అభినయంతో ఆకట్టుకుంటుంది. రచ్చ రవి తదితరులు చిన్న పాత్రల్లో సందడి చేశారు. దర్శకుడిగా అభి తొలి ప్రయత్నం మెప్పిస్తుంది.

# చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక




మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్‌ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్టులు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్టులు పెట్టిన విషయం తెలిసిందే.

# రజనీకి అరుదైన గౌరవం

## అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ ఎఈఈఎ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

# యాడ్స్‌తో మహేష్ మేనకోడలు.. స్టన్నింగ్ సర్ ప్రైజ్



ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో స్టార్ కిడ్ లాంచ్‌కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, మంజుల కూతురు జాన్వీ స్వరూప్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతోందని రీసెంట్‌గా అఫీషియల్ న్యూస్ వచ్చేసింది. ఈ న్యూస్‌తో ఘట్టమనేని ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అయితే, తన ఫస్ట్ మూవీ సెట్స్ మీదకు వెళ్లకముందే, జాన్వీ కెమెరా ముందు తన టాలెంట్ చూపించేయడం విశేషం. లేటెస్ట్ గా, ఈ స్టార్ కిడ్ ఒక ఫేమస్ జ్యువెలరీ బ్రాండ్ "కౌశిక్ గోల్డ్ అండ్ డైమండ్స్"కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. దీనికి సంబంధించిన యాడ్స్, ఫోటోషూట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇవి నార్మల్ కమర్షియల్స్‌లా లేవు. ఒక భారీ బడ్జెట్ సినిమా టీజర్‌ను తలపించేలా, చాలా రిచ్‌గా, రాయల్‌గా ప్లాన్ చేశారు. ముఖ్యంగా జాన్వీ లుక్స్ అదుర్స్ అనిపిస్తున్నాయి. ఒక యాడ్‌లో రాయల్ లెహంగాలో, డైమండ్ జ్యువెలరీలో.. మరో యాడ్‌లో పక్కా ట్రెడిషనల్ పట్టుచీర, టెంపుల్ గోల్డ్ జ్యువెలరీలో.. ఇలా రెండు వేరియేషన్స్‌లో జాన్వీ చాలా గ్రేస్‌ఫుల్‌గా, హీరోయిన్ మెటీరియల్‌లా కనిపిస్తున్నారు. అంతేకాదు, ఒక వెడ్డింగ్ కాన్సెప్ట్ యాడ్‌లో జాన్వీతో పాటు తన తల్లి మంజుల కూడా స్క్రీన్ షేర్ చేసుకోవడం మరో హైలైట్. కూతురిని పెళ్లికూతురిగా రెడీ చేస్తున్న తల్లిగా మంజుల కనిపించారు. ఈ తల్లీకూతుళ్ల కాంబో యాడ్‌కు స్పెషల్ అట్రాక్షన్ తెచ్చింది. వాళ్ల మధ్య కెమిస్ట్రీ చాలా నాచురల్‌గా వర్కవుట్ అయింది. నిజానికి జాన్వీకి కెమెరా కొత్తేమీ కాదు. గతంలో 'మనసుకు నచ్చింది' సినిమాలో చిన్న రోల్ చేసింది. కానీ, ఇలా ఒక బ్రాండ్‌కు ఫేస్‌గా మారి, ఫుల్ గ్లామర్‌తో, ప్రొఫెషనల్ యాక్టర్‌లా కనిపించడం ఇదే ఫస్ట్ టైమ్. తన డెబ్యూ మూవీకి ముందే.. ఈ యాడ్స్ ద్వారా కెమెరా ముందు ఎలా మెప్పించాలో ఫుల్ ప్రాక్టీస్ చేసేస్తోందన్నమాట. లుక్స్ పరంగా, కాన్ఫిడెన్స్ పరంగా జాన్వీ 100% రెడీ అని ఈ యాడ్స్ క్లారిటీ ఇచ్చేశాయి. రీసెంట్‌గా మంజుల చెప్పినట్టే.. జాన్వీ డెబ్యూ మూవీకి సంబంధించిన డైరెక్టర్, ప్రొడక్షన్ బ్యానర్ అన్నీ లాక్ అయ్యాయట. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది. ఈ యాడ్స్‌తోనే ఇంత రచ్చ చేసిన జాన్వీ, ఇక సిల్వర్ స్క్రీన్ మీద ఎలా మెరుస్తుందో చూడాలని మహేష్ బాబు ఫ్యాన్స్, ఘట్టమనేని ఫ్యామిలీ ఫాలోవర్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.

# కశ్మీర్‌లో వాలిన అనుమానం పక్షి




సిద్దు జొన్నలగడ్డ నటించిన డీజే టిల్లు సినిమాతో రైటర్ కమ్ డైరెక్టర్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు విమల్ కృష్ణ. తాజాగా విమల్ కృష్ణ మరో క్రేజీ ఎంటర్‌టైనర్‌తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు. రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం అనుమాన పక్షి. ఈ మూవీ టీం కశ్మీర్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. జీరో అనుమానంతో కశ్మీర్ షెడ్యూల్ పూర్తయిందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో రాగ్‌మయూర్ అండ్ టీం దిగిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్‌తియాని, హిరాచంద్ దండ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు తర్వాత చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వస్తోన్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఫన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేస్తున్నాడు. ప్రిన్స్ సెసిల్, చరిత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'చికిరి చికిరి' సాంగ్ ఆల్ టైమ్ రికార్డ్... యూట్యూబ్ లో ప్రభంజనం




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' నుంచి విడుదలైన తొలి పాట భారత సినీ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. 'చికిరి చికిరి' అంటూ సాగే ఈ పాట, ఇండియన్ సినిమాలో అత్యధిక వ్యూస్ సాధించిన పాటగా నిలిచి సంచలనం రేపింది. అత్యంత వేగంగా 32 మిలియన్ల వ్యూస్ సంపాదించింది. అన్ని భాషల్లో కలిపి 46 మిలియన్ల వ్యూస్ తో దూసుకుపోతోంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించడంతో మెగా అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. దానికి తోడు సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చడంతో సినిమా స్థాయి మరింత పెరిగింది. రామ్ చరణ్, బుచ్చిబాబు, రెహమాన్ కలయికలో వచ్చిన ఈ మొదటి పాటకే అద్భుతమైన స్పందన లభించడం విశేషం. పాటలోని విజువల్స్, రామ్ చరణ్ డ్యాన్సింగ్ ఎనర్జీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613